



నరసరావుపేట ప్రాంతంలో పనులు చేస్తున్న ఉపాధి కార్మికులు

- నేటి నుంచి పది పరీక్షలు.. ఏర్పాట్లు పూర్తి
- ఫిర్యాదుల కోసం డీఈవో కార్యాలయాల్లో హెల్ప్‌లైన్
- హాల్‌టిక్కెట్‌పై విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

గంట ముందే కేంద్రాల్లోకి అనుమతి

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సోమవారం నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను ఆయా కేంద్రాల్లోకి గంట ముందు అనుమతిస్తామని విద్యాశాఖాధికారులు తెలిపారు. గంట ముందుగా అంటే ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రానికి చేరుకుంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా ఉంటుందని సూచిస్తున్నారు. రోజు మార్చి రోజు నిర్వహిస్తున్నందున పరీక్షకు సిద్ధమ య్యేందుకు విద్యార్థులకు సమయం దొరు కుతుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు. పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధం చేసినట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. పరీక్షలపై వచ్చే ఫిర్యాదుల కోసం విద్యాశాఖ కార్యాలయాల్లో ప్రత్యేకంగా హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. కేంద్రాల్లోకి ఎవరూ సెల్‌ఫోన్లు తీసుకురాకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని, పరీక్ష జరిగే కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లు మూసివేయాల ని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఉద యం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు అంటే ఎండల సమయంలో పరీక్షలు జరుగు తున్నందున విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. కేంద్రాల వద్ద వైద్య సేవలకు ఏఎన్‌ఎమ్‌లు, తాగునీరు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, ఇతర మందులను కూడా అందుబాటులో ఉంచారు. ఏ ఒక్క విద్యార్థి కూడా కింద కూర్చోకుండా బెంచీలతో పాటు గాలి, వెలుగు ప్రస రించేలా ఆయా గదుల్లో ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల సౌకర్యం కోసం హాల్ టిక్కెట్ చూపించి ఉచితంగా ప్రయాణం చేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పిం చింది. అంతేగాకుండా కేంద్రాల వద్దకు అవసరాన్ని బట్టి ప్రత్యే క బస్సు లు నడిపే ఏర్పాట్లను కూడా విద్యాశాఖ చేపట్టింది.



పది కేంద్రంలో నెంబర్లు వేస్తున్న అధికారులు

బాపట్ల జిల్లాలో 103 కేంద్రాలు

బాపట్ల జిల్లాలో 103 కేంద్రాల్లో 16,799 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు. వీరిలో బాలికల సంఖ్య 8,317, బాలుర సంఖ్య 8,482. జిల్లాలో ఏ కేటగిరి కింద 33, బీ కేటగిరి కింద 41, సీ కేటగిరి కింద 29 కేంద్రాలను చేర్చి వసతుల కల్పనకు అన్ని చర్యలు చేపట్టారు. పరీక్షల నిర్వహణకు 110 మంది డిపార్ట్‌మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, 12 మంది రూట్ ఆఫీసర్లతో పాటు అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లను నియమించారు. ఆరు ఫ్లయింగ్‌స్క్వాడ్ బృందాలతోపాటు 105 మంది క్లర్కులు, ఏఎన్‌ఎంలు, 1048 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వహించనున్నారు. 220 మంది పోలీసులతో కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు చేసినట్లు డీఈవో పురుషోత్తం తెలిపారు. పరీక్షల నిమిత్తం జిల్లాకు నోడల్ ఆఫీసర్‌గా, పరిశీలకురాలిగా విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ గంగాభవానిని ప్రభుత్వం నియమించింది.

పనులు చేసినా.. పస్తులే

- ఉపాధి కూలీల ఆకలి కేకలు
- రెండు నెలలుగా అందని కూలి
- కూలీలకు రూ.41.25 కోట్లు.. సామగ్రికి రూ.131.06 కోట్ల బకాయి

వలసలు నివారించి.. స్థానికంగా పనులు కల్పిస్తూ.. కూలీలకు అండగా ఉపాధి హామీ పథకాన్ని అధికారులు అమలు చేయాలి. అయితే కూలీలతో పనులు చేయించుకుని వారికి ఇవ్వాల్సిన కూలి నగదును పెండింగ్ పెడుతున్నారు. పనులు చేసినా పస్తులు ఉండాల్సి వస్తుందని కూలీలు వాపోతున్నా అధికారులు ఆలకించడంలేదు. ఒకటి రెండు రోజులు అయితే పర్వాలేదు కానీ రెండు నెలలుగా కూలీలతో పనులు చేయించుకుని రూ.41.25 కోట్లు బకాయి పెట్టారంటే అధికారుల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవచ్చు. పనులు చేశాము.. ఖాతాల్లో నగదు జమ అవు తుందని కూలీలు రోజుల తరబడి ఎదురుచూస్తున్నా వారి ఆశలు అడియాశలవుతున్నాయి. జనవరి 15వ తేదీ నుంచి ఇప్పటి వరకు పనులు చేసిన కూలీలకు ఉపాధి సొమ్ములు చెల్లించలేదు. పనులకు సంబంధించిన సామగ్రి బిల్లుల బకాయిలు కూడా రూ.131.06 కోట్లు ఉన్నాయి.

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఉపాధి కూలీలు.. వేతనాలు అందక అల్లాడుతున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో దాదాపు రూ.41.25 కోట్లు బకాయిలు ఉండటంతో కూలీలకు వ్యథలు తప్పడం లేదు. కూలీలు చేసిన పనులకు వారం వారం కాదు కదా నెలకొకసారి కూడా కూలి చెల్లించడం లేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వలసలు నివారించడం, వ్యవసాయ కార్మికులు, కూలీలకు పనులు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో లోపాలు చోటు చేసుకుంటున్నాయి. చేసిన పనికి రెండు రోజుల్లో ప్రతి కార్మికుడికి కూలి సొమ్ము వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాకు జమ చేయాల్సి ఉండగా చెల్లింపుల్లో తీవ్ర జాప్యం జరుగుతోంది. చేసిన పనికి వెను వెంటనే కూలి రాకపోతుండటంతో ఉపాధి పనులపై కార్మికులు ఆసక్తి చూపడంలేదు. ప్రతివారం క్షేత్రస్థాయి సిబ్బంది కూలీల వారీగా వారికి చెల్లించాల్సిన కూలి వివరాలను మండల కార్యాలయానికి పంపిస్తారు. వాటిని ఆన్‌లైన్లో నమోదు చేసిన రెండు రోజులకు వారి ఖాతాల్లో నగదు జమ చేయాలి. కూలి వివరాల సేకరణ.. ఆన్‌లైన్‌లో నమోదు.. తదితర ప్రక్రియలు సక్రమంగా జరుగుతున్నా నగదు మాత్రం వారి ఖాతాల్లో జమ కావడంలేదు. జనవరి 15 నుంచి కూలి చెల్లించడంలేదు.

జాబ్ కార్డులు ఇలా..

పల్నాడు జిల్లాలో అత్యధికంగా జాబ్ కార్డులు నమోదు చేశారు. 5.77 లక్షల జాబ్ కార్డులు రిజిస్ట్రేషన్ చేయగా 4.53 లక్షల కార్డులు మాత్రమే యాక్టివ్‌లో ఉన్నాయి. గుంటూరు జిల్లాలో 2.09 లక్షల కార్డులకు 1.51 లక్షలు, బాపట్ల జిల్లాలో 4.72 లక్షలకు 3.74 లక్షల కార్డులు యాక్టివ్‌గా ఉన్నాయి. నమోదు చేసుకున్న వారందరూ పనులకు హాజరు కావడంలేదు. పేరు నమోదు చేసుకోని కూలీల సంఖ్యలో లక్షల్లో ఉంది. వీరికి కూడా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఉపాధి పనుల్లో కార్మికుల పని దినాలను ముందుగానే అంచనా వేస్తున్నా ఆ మేరకు పని దినాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నట్లు లెక్కలు తెలియజేస్తున్నాయి.

బిల్లుల చెల్లింపుల్లో తీవ్ర జాప్యం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన రోడ్లు, మురుగు కాల్వలు, పాఠశాలల ప్రహరీల నిర్మాణ పనులు గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలో పెద్దఎత్తు జరిగాయి. గోకులం షెడ్ తదితర పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు సకాలంలో జరగడంలేదు. పూర్తయిన పనులకు నెలలు తరబడి బిల్లులు చెల్లింపులు నిలిచిపోయాయి. పల్లెపండుగ పథకం ప్రారంభంలో వారం.. వారం బిల్లుల చెల్లింపులు మొదటి రెండు వారాలు మాత్రమే జరిగాయి. ఆ తర్వాత నుంచి బిల్లుల చెల్లింపులు ఆగి పోవడంతో పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పల్నా డు జిల్లాలో రూ.61.90 కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.44.12, గుంటూరు జిల్లాలో రూ.15.04 కోట్లు బిల్లులు చెల్లించాల్సి ఉంది. కమిటీల పర్యవేక్షణలో చేపట్టిన పనులకు కూడా చెల్లింపుల్లో జాప్యం జరుగు తుండటంతో నిర్వాహకులు ఆందోళన చెందుతున్నారు. కాగా పనులకు సంబం.ధించిన బిల్లులను అప్‌లోడ్ చేశామని పల్నాడు జిల్లా డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి తెలిపారు.

వేసవి భత్యాలు రద్దు

గతంలో వేసవిలో ఉపాధి పనులు చేసే వారికి ఫిబ్రవరిలో 20, మార్చిలో 25, ఏప్రిల్లో 30 శాతం అదనపు కూలి ఇచ్చేవారు. మజ్జిగ కూడా సరఫరా జరిగేది. తాగునీటికి రూ.5, గునపానికి రూ.10, తట్టకి రూ.13 చెల్లించేవారు. ప్రస్తు తం వీటినీ రద్దు చేశారు. దీంతో వేతన దారులపై ఆర్థికభారం పడుతోంది.

రూ.27 కోట్లతో.. రోడ్ల అభివృద్ధి

- గోతుల రోడ్లపై వాహన చోదకులకు తప్పిన తిప్పలు
- తారుతో డబుల్‌రోడ్డుగా రేపల్లె-బాపట్ల-పెనుమూడి రహదారి

రేపల్లె, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): గత ఐదేళ్ళ వైసీపీ హయాంలో గోతుల రోడ్లతో వాహన చోదకులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. అలాంటిది ప్రస్తుత ప్రభుత్వం రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. రహదారులు అభివృద్ధి చెయ్యాలంటూ టీడీపీ, జనసేనతో పాటు ఆయా గ్రామాల ప్రజలు ఎన్నిసార్లు ఆందోళనలు చేసినా కనీసం గుంతలు పూడ్చని పరిస్థితి గతంలో నెలకొన్నది. గత పది నెలల కాలంలో ప్రత్యేకంగా రూ.27 కోట్లతో రేపల్లె ప్రాంతంలో రోడ్లను సుందరంగా తీర్చిద్దారు. గోతుల రోడ్లతో బస్సులు తిప్పే పరిస్థితి లేదని, తరచూ మరమ్మతులతో బ్రేక్‌డౌన్ అవుతున్నాయని ఆర్టీసీ అధికారులు మంత్రి అనగాని సత్యప్రసాద్‌కి గతంలో తెలిపారు. రోడ్లు అభివృద్ధి చేయకుంటే బస్సులు తిప్పలేమని చెప్పారు. రేపల్లె- పెనుమూడి రోడ్డు గుంతలమయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారని చెప్పారు. దీంతో స్పందించిన మంత్రి భట్టిప్రోలు నుంచి రేపల్లె రేపల్లె నుంచి పెనుమూడి హైవే వరకు రహదారిని అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయించారు.

రేపల్లె - భట్టిప్రోలు - చెరుకుపల్లి, కర్లపాలెం, బాపట్ల వరకు పాతహైవేకి రూ.27 కోట్లు మంజూరు చేయించారు. బాపట్ల నుంచి రేపల్లె, పెనుమూడి హైవే వరకు పనులు పూర్తి చేశారు. పాత హైవే అంతా డబుల్ లైన్ తారురోడ్డుగా అభివృద్ధి చేయడంతో ఐదేళ్ల నరకం చూసిన తీరప్రాంతవాసులు మంత్రికి కృతజ్ఞత లు తెలిపారు. పాతపట్నంలో ప్రధాన రహదారి వద్ద మురుగునీరు పోయే పరిస్థితి లేకపోవడంతో రూ.16 లక్షలతో కల్వర్టు నిర్మాణం చేయించారు.



తారురోడ్డుగా అభివృద్ధి చేసిన రేపల్లె-పెనుమూడి రోడ్డు



రేపల్లె-భట్టిప్రోలు తారురోడ్డుగా అభివృద్ధి

రంజాన్ వేళలు

ఇఫ్తార్ : 6.24 సోమవారం (సాయంత్రం)
సహరి : 4.58 మంగళవారం (ఉదయం)

నోటీసులే.. చర్యలేవి?

- ప్రభుత్వ భూముల్లో రొయ్యల సాగు
- అధికారిక లెక్కల ప్రకారం 11,500 ఎకరాల్లో..
- నివేదికలంటూ కాలయాపన చేస్తోన్న అధికారులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

అనుమతులు లేకుండా, ప్రభుత్వ భూముల్లో సాగు చేస్తున్న రొయ్యల చెరువుల యజమానులకు నోటీసులు జారీ చేసి వివరణ సంతృప్తికరంగా లేకపోతే చెరువులను ధ్వంసం చేయాలని ఎన్‌జీటీ 2023లో ఆదేశాలు ఇచ్చింది. 5,000 ఎకరాల అనధికార ఆక్వా సాగు కాస్తా వైసీపీ ప్రభుత్వంలో 11,500 ఎకరాలకు చేరగా అప్పట్లో ఎన్‌జీటీ ఆదేశాలను మమ అనిపించారు. అక్రమార్కులంతా కూడా దాదాపు వైసీపీ నేతల ఆశీస్సులున్న వారే కావడంతో అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడలేదు. అయితే ఆయా యజమానులకు నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణలంటూ హడావిడి చేశారే తప్ప చర్యలు శూన్యం. అయితో అప్పట్లో చూసీచూడనట్లు ఉన్న అధికారులు ఇప్పుడు కూడా అదే ధోరణిలో ఉండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతేడాది జూలైలో కలెక్టరేట్‌లో జరిగిన తొలి అధికారిక సమీక్షలోనే నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న రొయ్యల సాగు అంశం చర్చకు రాగా నివేదిక ఇవ్వాలని మంత్రి అనగాని సత్యప్రసాద్ మత్స్యశాఖను ఆదేశించారు. దీంతో అప్పట్లో వారం రోజులు పరిశీలన, నివేదికలంటూ హడావిడి చేశారు. అయితే నివేదికలను మంత్రికి సమర్పించారో లేదో స్పష్టత ఇవ్వడంలో ఇప్పటికీ మత్స్యశాఖ గందరగోళంలోనే ఉంది. 11,500 ఎకరాల్లో అనధికారికంగా రొయ్యల సాగు చేస్తున్నట్లు గుర్తించి ఇటీవల నోటీసులు జారీ చేశారు. వైసీపీ హయాంలో జరిగిన చందంగానే ఇప్పుడు కూడా అదే రీతిన అధికారుల తీరు కనిపిస్తుండం, మంత్రి ఆదేశాలనే బేఖాతరు చేయడం పలు అనుమానాలకు తావిస్తోంది. నిబంధనల ప్రకారం సాగు



చేపట్టే చిన, సన్న కారు ఆక్వా రైతులు రోజురోజుకు ఊబిలో కూరుకుపోతుంటే ప్రభుత్వ భూములను దర్జాగా అనుభవిస్తూ కోట్లు గడిస్తున్న బడాబాబులు మాత్రం అధికారులను తమ చెప్పు చేతల్లో ఉంచుకుని పబ్బం గడుపుకుంటున్నారు.

అనుమతులు లేకుపోయినా రాయితీలు..


జిల్లా వ్యాప్తంగా 21,000 ఎకరాల్లో రొయ్యల సాగు జరుగుతోంది. ఇందులో 9,500 ఎకరాలు మాత్రమే రిజిష్టర్డ్ సాగు కాగా మిగిలిన 11,500 ఎకరాలు అంతా నిబంధనల ఉల్లంఘనే. భూములను రొయ్యల సాగుకు అనువుగా మార్చాలంటే పలు అనుమతులు తీసుకోవాలి. తహసీల్దార్ మొదలుకుని, అటవీ, విద్యుత్, భూగర్భ జలవనరుల శాఖలన్నీ అనుమతి ఇచ్చాక కోస్తా ఆక్వా కల్చరల్ అథారిటీ(సీఏఏ)తో పాటు మత్స్యశాఖ వద్ద రిజిష్టర్ చేసుకోవాలి. కానీ ఇవేవీ పాటించకుండానే జిల్లాలో వేల ఎకరాల రొయ్యల చెరువులకు యథేచ్ఛగా విద్యుత్ అందుతోంది, లైసెన్సు లేకుండానే రాయితీ ఫలాలు అందుకుంటున్నారు. మామూళ్ల మత్తులో ఆయా శాఖలు జోగుతుండడం వల్లే అనధికార రొయ్యల సాగు పెరుగుతుందని అర్థమవుతోంది. ఎన్‌జీటీ ఆదేశాలనే పట్టించుకోకుండా ప్రభుత్వ అసైన్డ్ భూములను చెరబట్టి రొయ్యల సాగు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్లు కూడా ప్రజల నుంచి పెద్ద ఎత్తున వస్తున్నాయి. ఎన్‌జీటీ ఆదేశాల ప్రకారం రెండేళ్ల క్రితం జిల్లాలో దాదాపు 3,000 మంది రొయ్యల సాగు యజమానులకు మత్స్యశాఖ నోటీసులు జారీ చేసింది. వారి వద్ద నుంచి వివరణ రాలేదు.

ఆక్వాకు పునర్వైభవానికి చర్యలు

కాలుష్యాన్ని తగ్గించి లాభసాటి విధానాలు అవలంభించి రొయ్యల సాగు ఎలా చేయాలనే దానిపై జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద రెండు క్లస్టర్లను ఎంపిక చేసి 400 మంది రైతులకు ప్రభుత్వం శిక్షణ ఇస్తోంది. ఆక్వాకు పునర్వైభవం కల్పించడంతో పాటు అనేక రకాల ప్రోత్సాహకాలకు ప్రభుత్వం నాంది పలికింది. ఎగుమతులకు సాధికారత కల్పించడం, బీమా, జియో ట్యాగింగ్‌తోపాటు స్థానికంగా రొయ్యల వినియోగాన్ని పెంచేలా చర్యలు చేపట్టడం ఆక్వారంగం పురోగతికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలలో ముఖ్యమైనవి. నిబంధనలకు లోబడి సాగు చేసే వారికి ప్రభుత్వం అండగా ఉంటుందనే సంకేతాలను పంపించగలిగింది.

అమరజీవి త్యాగంతో తెలుగుజాతికి గుర్తింపు

- పొట్టిశ్రీరాములు జయంతిలో కలెక్టర్ వెంకటమురళి



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకటమురళి, జేసీ ప్రఖర్‌జైన్ తదితరులు

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ప్రాణ త్యాగంతో తెలుగు జాతికి గుర్తింపు తెచ్చిన అమరజీవి పొట్టి శ్రీరాములను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఆదివారం బాపట్ల ఏరియావైద్యశాలలో పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పొట్టిశ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అహింస మార్గంలో ఆంధ్రరాష్ట్రాన్ని సాధించిన మహనీయులు పొట్టిశ్రీరాములని కొనియాడారు. తమిళనాడులో మిళితమైన తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను గుర్తించటమేకాకుండా విశేషంగా పోరాడిన గొప్పయోధుడన్నారు. ఆంధ్రరాష్ట్రం కావాలని చేపట్టిన పోరాటంలో తన ప్రాణాలను పణంగా పెట్టారన్నారు. జాయింట్ కలెక్టర్ ప్రఖర్‌జైన్ మాట్లాడుతూ దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటుకు ఆద్యుడు పొట్టి శ్రీరాములేనన్నారు. కార్యక్రమంలో డీఆర్వో జి.గంగాధర్‌గౌడ్, చీరాల ఆర్డీవో చంద్రశేఖర్, జిల్లా బీసీ సంక్షేమశాఖాధికారి శివలీల, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, డీఈవో ఎస్.పురుషోత్తం, డీఎమ్‌హెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ, నాయకులు బూర్లె రామసుబ్బారావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి దినపత్రిక
గుంటూరు జిల్లా డెస్క్‌లో పనిచేయడానికి
అనుభవం కలిగిన జర్నలిస్టులు కావాలి

- డిగ్రీ పాసై ఉండాలి. వయస్సు 50 సంవత్సరాల లోపు ఉండాలి.
- తెలుగు భాషపై, వర్తమాన వ్యవహారాలపై మంచి పట్టు ఉండాలి.
- ఇంగ్లీషు అర్థం చేసుకోగలిగి ఉండాలి.
- ఏదైనా ప్రముఖ దినపత్రిక జిల్లా డెస్క్‌లో కనీసం ఏడేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి.
- ఎడిటింగ్, క్వార్క్ ఎక్స్‌ప్రెస్‌లో పేజీ లేఅవుట్ చేయగలిగి ఉండడం అదనపు అర్హత.
- అనుభవం, అర్హతల ప్రాతిపదికన వేతనం ఉంటుంది.

మీ ఫొటో, పూర్తి బయోడేటా, గతానుభవం తాలూకు వివరాలతో హాజరు కండి

వాక్ ఇన్ ఇంటర్వ్యూ తేదీ: 20-03-2025
సమయం: ఉదయం 11-00 గంటలకు

వివరాలకు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్
99854 11212

చిరునామా:
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, శివశంకరీ దేవాలయం దగ్గర,
వెంగళాయపాలెం, గుంటూరు జిల్లా - 522005

ఏపీ ఈసెట్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నుంచి ఏపీ ఇంజనీరింగ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏపీ ఈసెట్) 2025 నోటిఫికేషన్ వెలువడింది. దీని ద్వారా పాలిటెక్నిక్ డిప్లొమా, బీఎస్సీ (మేథ్స్) అభ్యర్థులకు 2025-26 విద్యా సంవత్సరంలో బీఈ/ బీటెక్/ బీఫార్మసీ కోర్సుల్లో లేటరల్ ఎంట్రీ విధానంలో రెండో సంవత్సరంలో ప్రవేశాలు కల్పిస్తారు. ఆసక్తి గల అభ్యర్థులు 2025 ఏప్రిల్ 7వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. 2025 మే 1 నుంచి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ ఎంట్రెన్స్‌ను అనంతపురంలోని జేఎన్‌టీయూ నిర్వహిస్తోంది. ప్రవేశ పరీక్ష 2025 మే 6వ తేదీన జరుగుతుంది. పూర్తి వివరాలకు https://cets.apsche.ap.gov.in/ APSCHE/APSCHEHome.aspx వెబ్‌సైట్ చూడవచ్చు.

ఎన్‌సీఎల్‌లో 1,765 అప్రెంటిస్ పోస్టులు

అప్రెంటిస్ పోస్టుల భర్తీకి నార్తరన్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్(ఎన్‌సీఎల్) దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. మొత్తం 1,765 పోస్టులు ఉన్నాయి. ఇందులో గ్రాడ్యుయేట్స్ 152, డిప్లొమా 597, ట్రేడ్ అప్రెంటిస్ 941 ఉన్నాయి. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు సంస్థ అధికారిక వెబ్‌సైట్ nclcil.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి తేదీ 2025 మార్చి 18. అభ్యర్థుల వయస్సు 2025 మార్చి1వ తేదీ నాటికి 18 నుంచి 26 సంవత్సరాల మధ్యలో ఉండాలి.

గడువు పెంపు

'కొమెడెక్'

కర్నాటకలోని ఇంజనీరింగ్ కాలేజీల అడ్మిషన్లకు ఉద్దేశించిన కొమెడెక్ యూజీసెట్-2025కి (కన్సార్టియం ఆఫ్ మెడికల్, ఇంజనీరింగ్, డెంటల్ కాలేజెస్ ఆఫ్ కర్నాటక) దరఖాస్తు దాఖలు గడువును పొడిగించారు. జాతీయ స్థాయిలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించే ఈ పరీక్షను ప్రతీ సంవత్సరం తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు విద్యార్థులు రాస్తుంటారు. ఆసక్తి గల అభ్యర్థులు https://comedk.org/ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలు పొందవచ్చు. దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 2025 మార్చి 20 తేదీ వరకు పెంచారు. కరెక్షన్ విండో ఏప్రిల్ 11 నుంచి 14 వరకు ఓపెన్‌గా ఉంటుంది. ఏప్రిల్ 30వ తేదీ నుంచి మే 10వ తేదీ వరకు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఎంట్రెన్స్ పరీక్ష మే10న జరుగుతుంది. ఫలితాలు మే 24న వెల్లడిస్తారు.

పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్

ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్ దరఖాస్తు దాఖలు గడువును 2025 మార్చి 31 వరకు పొడిగించారు. ఈ మేరకు కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల శాఖ వివరాలను తెలిపింది. తొలుత ఈ గడువు 2025 మార్చి 12 వరకు ఉంది. ఆసక్తి గల అభ్యర్థులు pminternship.mca.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ స్కీమ్ ద్వారా భారతదేశంలోని టాప్ 500 కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం లభిస్తుంది. ఇందులో ఆయిల్ అండ్ గ్యాస్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్, ట్రావెల్ - హాస్పిటాలిటీ, మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ కన్‌స్ట్రక్షన్ తదితర రంగాలు ఉన్నాయి. రిలయన్స్, టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, మారుతీ సుజుకీ, ఎల్ అండ్ టీ, టెక్ మహీంద్ర, బజాజ్ ఫైనాన్స్, మహీంద్ర అండ్ మహీంద్ర మొదలైన దిగ్గజ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేసే అవకాశం లభిస్తుంది. పదో తరగతి అర్హత ఉన్నవారు మొదలుకుని గ్రాడ్యుయేషన్ వరకు అందరూ ఈ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది.

మంచి కాలేజీ అయితేనే సరైన ప్లేస్‌మెంట్

దిక్సూచి DIKSUCHI

ఐసెట్ ప్రిపరేషన్ ప్లాన్



తెలుగు రాష్ట్రాల్లో ఎంబీఏ లేదా ఎంసీఏ(మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్/ మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్) చేయాలంటే ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రాయాలి. ఈ పరీక్షలో ర్యాంకు సాధిస్తే మంచి కాలేజీలో సీటు సంపాదించవచ్చు. ఏదో ఒక కాలేజీలో సీటు సులభమే. కానీ ప్లేస్‌మెంట్ సరిగ్గా ఉండాలంటే మాత్రం తప్పనిసరిగా మంచి కాలేజీలో చదవాలి. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఐసెట్ నోటిఫికేషన్ వెలువడింది. ఆంధ్రప్రదేశ్‌లో మే మొదటివారంలో ఎంట్రెన్ జరుగుతుండగా, తెలంగాణలో జూన్ మొదటి వారంలో నిర్వహిస్తున్నారు. రెండు సెట్‌ల పరీక్షల స్వరూపం ఒక్కటే. మొత్తం ప్రశ్నలు 200 ఉంటాయి. కామన్‌గా మూడు సెక్షన్లు ఉంటాయి. అవి అనలిటికల్ ఎబిలిటీ, మేథమెటికల్ ఎబిలిటీ, కమ్యూనికేషన్ ఎబిలిటీ. కాకపోతే ఒక్కో రాష్ట్రంలో ఈ ప్రశ్నలు ఒకటి ఎక్కువ, ఒకటి తక్కువ ఉండోచ్చు. ఐసెట్ ఎంట్రెన్స్ రాయాలంటే కనీసం 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేన్ పూర్తి చేయాలి. డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నవారు కూడా పరీక్ష రాయవచ్చు. ఎంసీఏలో చేరాలంటే మాత్రం ఇంటర్‌లో మేథ్స్ చదివి ఉండాలి. ఐసెట్‌లో 200 ప్రశ్నలకు 150 నిమిషాల్లో సమాధానాలు పూర్తి చేయాలి. అంటే ప్రతీ ప్రశ్నకు 45 సెకన్లు మాత్రమే సమయం ఉంటుందన్నమాట. అనలిటికల్, మేథమెటికల్ ఎబిలిటీల వంటి సెక్షన్లకు ఈ సమయం సరిపోదు. ఎంత ఎక్కువ ప్రాక్టీసు ఉంటే అంత వేగంగా సమాధానాలు గుర్తించగలుగుతారు. షార్ట్‌కట్‌లు తెలుసుకోవాలి. సమాధానం రాకుంటే సమయం వృథా కాకుండా పరీక్ష చివర్లో ప్రయత్నించాలి. సాధారణంగా 150 నుంచి 170 మధ్య టాప్ స్కోర్లు ఉంటాయి. 120 దాటిన వారికి కూడా మంచి కాలేజీల్లో సీట్లు లభించే అవకాశం ఉంటుంది. ఫలానా కాలేజీలో ఈ స్కోరుకు సీటు పక్కా అని చెప్పడానికి ఉండదు. ప్రతీ సంవత్సరం మారే అవకాశం ఉంటుంది. అందుకే సాధ్యమైనంత మంచి ర్యాంకు తెచ్చుకోవాలి.

నోటిఫికేషన్ వివరాలు

- తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2025 (టీజీ ఐసెట్) నోటిఫికేషన్ విడుదల అయింది. నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ దీనిని నిర్వహిస్తోంది. దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 2025 మే 3. ప్రవేశ పరీక్ష 2025 జూన్ 8, 9వ తేదీన నిర్వహిస్తారు.
- ఏపీ కామన్ ఇంటిగ్రేటెడ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్(ఏపీఐసెట్) కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈసారి విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ నిర్వహిస్తోంది. 2025 ఏప్రిల్ 9 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష 2025 మే 7న జరుగుతుంది.

అడ్మిషన్స్

ఏపీ 'ఈఏపీసెట్'



ఆంధ్రప్రదేశ్ 'ఈఏపీసెట్ దరఖాస్తుల స్వీకరణ మొదలైంది. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ రాయాలనుకున్న విద్యార్థులు https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ చూడవచ్చు. దరఖాస్తుల దాఖలుకు చివరి తేదీ 2025 ఏప్రిల్ 24. కరెక్షన్లకు మే 6వ తేదీ నుంచి మే 8 వరకు అవకాశం ఉంటుంది. మే 12 నుంచి ఈఏపీసెట్ వెబ్‌సైట్‌తోపాటు, రాష్ట్రప్రభుత్వ వాట్సాప్ నంబర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అగ్రికల్చర్, ఫార్మాస్యూటికల్ కోర్సులకు ఎంట్రెన్స్ మే 19, 20 తేదీల్లో, ఇంజనీరింగ్ కోర్సులకు మే 21 నుంచి 27 నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోని 46 కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని రెండు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. ఉర్దూ మాధ్యమాన్ని ఎంచుకున్నవారు కర్నూలులోని ప్రాంతీయ కేంద్రంలో ఎంట్రెన్స్ రాయాల్సి ఉంటుంది.

ఎంట్రెన్స్ విధానం:

- ఇంజనీరింగ్ ఎంట్రెన్స్‌లో మొత్తం 160 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో 80 మేథ్స్, 40 ఫిజిక్స్, 40 కెమిస్ట్రీ నుంచి ఉంటాయి. ఇవన్నీ కూడా ఆబ్జెక్టివ్, మల్టీపుట్ చాయిస్ ప్రశ్నలు.
- అగ్రికల్చర్, ఫార్మసీ ఎంట్రెన్స్ ప్రశ్న పత్రంలో కూడా 160 ప్రశ్నలు ఉంటాయి. ఇందులో బయాలజీ 80(బోటనీ 40, జువాలజీ 40), ఫిజిక్స్ 40, కెమిస్ట్రీ 40 ఉంటాయి.

ఫీజు: దరఖాస్తుతోపాటు జనరల్ అభ్యర్థులు రూ.600/-, బీసీ అభ్యర్థులు రూ.550/-, ఎస్సీఎస్టీ అభ్యర్థులు రూ. 500/- చెల్లించాలి.

SCHOLARSHIP ALERT

DRBT Summer Internship Programme

IDRBT Summer Internship Programme (ISIP) 2025 is provided by the Institute for Development and Research in Banking Technology (IDRBT). The internship offers graduate and postgraduate students an opportunity to carry out projects in technological field.

Eligibility: Application is open to students enrolled in recognised post-graduate technology/management programs or four-year engineering degree course in reputed Indian institutions. Only those in their penultimate year of studies are eligible.

Rewards: A monthly stipend of Rs.12,500/-

Last Date to Apply: 15-04-2025

Application mode: Via email: isip@idrbt.ac.in

Short Url: www.b4s.in/aj/IDS11



Flipkart Foundation Scholarship

Flipkart Group is committed to strengthening the retail sector including the Kirana Stores which form a significant part. As part of our endeavour, the Flipkart Foundation is supporting a scholarship for children of Kirana Store Owners to make them future-ready. This scholarship is dedicated to empowering children of Kirana Store Owners enrolled in professional STEM (Science, Technology, Engineering, Math) undergraduate programs.

Eligibility: Applicants must be currently studying in the 1st year of professional undergraduate STEM (Science, Technology, Engineering, Math) courses at government colleges in India.

- One parent must be a Kirana Store Owner (KSO).
- Applicants must have scored at least 60% in their Class 12 exams.
- The annual family income should not exceed INR 5 lakh from all sources.

Rewards: Fixed scholarship of INR 50,000

Last Date to Apply: 16-04-2025

Application mode: Online applications only

Short Url: www.b4s.in/aj/FLIP1

buddy4study.com

చిత్రజ్యోతి

★ SINCE 1965 ★

కోర్ట్ నన్ను గెలిపించింది

నాని



ప్రియదర్శి కథానాయకుడిగా రామ్ జగదీష్ తెరకెక్కించిన చిత్రం 'కోర్ట్'. హీరో నాని సమర్పణలో ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ చిత్రం విజయవంతంగా కొనసాగుతోన్న సందర్భంగా మేకర్స్ ఆదివారం సక్సెస్ మీట్ నిర్వహించారు. నాని మాట్లాడుతూ "నేను ఎప్పుడూ స్క్రిప్ట్, ప్రేక్షకుల అభిరుచినే నమ్ముతాను. ఈ సినిమా నన్ను, నా నమ్మకాన్ని గెలిపించింది" అని అన్నారు. "ఈ సినిమా కథ విని చాలా గొప్ప అనుభూతిని పొందాను" అని ప్రియదర్శి చెప్పారు. "జీవితాలనే మార్చేయగల శక్తి సినిమా సొంతం. ఈ విజయం చిత్రబృందానికి అంకితం" అని రామ్ జగదీష్ అన్నారు.

విలన్ వస్తున్నాడు



మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ తెరకెక్కించిన చిత్రం 'ఎల్ 2 ఎంపురాన్'. ఈ నెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకొస్తోంది. అయితే ఈ చిత్రం విడుదల వాయిదా పడిదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీన్ని ఖండిస్తూ చిత్రబృందం ఆదివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ముందు ప్రకటించిన విధంగా ఈ నెల 27న 'ఎల్ 2 ఎంపురాన్' చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు అందులో తెలిపింది. 'సరైన సమయమిది. అందరూ జాగ్రత్తగా ఉండండి. విలన్ మీ కోసం వచ్చేస్తున్నాడు' అంటూ పృథ్వీరాజ్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు.

అన్ని వర్గాలనూ అలరిస్తుంది

నవీన్ యెర్నేని



సుశాంత్, జాన్యజోషి, విధి నటించిన హిందీ చిత్రం 'పింటూ కి పప్పీ'. ఈనెల 21న మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా పలు భాషల్లో విడుదలవుతోంది. శివ్ హరే దర్శకత్వంలో విధి ఆచార్య నిర్మించారు. తెలుగులో 'కిస్ కిస్ కిస్సిక్' పేరుతో విడుదలవుతోంది. మురళీ శర్మ, గణేశ్ ఆచార్య విజయ్‌రాజ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ "సినిమా రషెస్ చూశాను. చాలా బాగా వచ్చింది. అన్ని వర్గాలను ఆకట్టుకునే అంశాలున్నాయి. తొమ్మిది పాటలూ అద్భుతంగా ఉన్నాయి. సినిమా బ్లాక్‌బస్టర్ అవ్వాలి" అని ఆకాంక్షించారు. గణేశ్ ఆచార్య మాట్లాడుతూ "అందమైన కాన్సెప్ట్‌తో తెరకెక్కిన ఈ సినిమా అందరినీ అలరిస్తుంది. కుటుంబ ప్రేక్షకులతో పాటు యూత్‌నూ ఆకట్టుకుంటుంది. సినిమా విజయంపై నమ్మకం ఉంది" అని చెప్పారు. హీరో సుశాంత్ మాట్లాడుతూ "సినిమా మంచి కమర్షియల్ ప్యాకేజీలా ఉంటుంది" అని తెలిపారు.

ఆగస్టులోనే రెండో యుద్ధం



బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న భారీ యాక్షన్ చిత్రం 'వార్-2'. అర్యన్ ముఖర్జీ దర్శకత్వంలో యశ్ రాజ్ ఫిల్మ్స్ తెరకెక్కిస్తోంది. కాగా, ఈ సినిమాను ఆగస్టు 14న విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం గతంలోనే ప్రకటించింది. అయితే కొన్ని రోజుల క్రితం షూటింగ్‌లో హృతిక్ కాలికి గాయం అవడం వల్ల చిత్రీకరణకు అంతరాయం ఏర్పడింది. దీనివల్ల మరింత జాప్యం జరిగి విడుదల వాయిదా పడుతుందంటూ బాలీవుడ్ మీడియాలో ప్రచారం జరిగింది. దీన్ని చిత్రబృందం ఖండించింది. హృతిక్ కోలుకోగానే మిగిలిన భాగాన్ని పూర్తి చేసి, ముందు ప్రకటించిన విధంగానే ఆగస్టు 14న 'వార్ 2'ను విడుదల చేస్తామని యూనిట్ పేర్కొంది.

వినోదం గ్యారంటీ



నితిన్ కథానాయకుడిగా వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'రాబిన్‌హుడ్'. శ్రీలీల కథానాయిక. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. ఈనెల 28న విడుదలవుతోంది. చిత్రబృందం భీమవరంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో హీరో నితిన్ మాట్లాడుతూ "సినిమా చాలా బాగా వచ్చింది. ప్రేక్షకుల్ని నిరుత్సాహపరచదు. పూర్తి వినోదం గ్యారంటీ" అని అన్నారు. "మనసుపెట్టి తీసిన చిత్రమిది. కచ్చితంగా మీ అంచనాలను అందుకుంటుంది. సినిమా విజయంపై నమ్మకం ఉంది" అని వెంకీ కుడుముల చెప్పారు. "ఈ సినిమాను థియేటర్లలో మీ కుటుంబసభ్యులతో మిత్రులతో కలసి చూడండి. బాగా ఎంజాయ్ చేస్తారు" అని వై. రవిశంకర్ తెలిపారు.

'పుష్ప 3'.. మరో మూడేళ్లలో



అల్లుఅర్జున్ కథానాయకుడిగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన 'పుష్ప 2: ద రూల్' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఆ చిత్రానికి కొనసాగింపుగా 'పుష్ప 3: ద ర్యాంపేజ్' ఉంటుందని మేకర్స్ అప్పట్లోనే ప్రకటించారు. 'రాబిన్‌హుడ్' ప్రెస్‌మీట్‌లో 'పుష్ప 3' గురించి నిర్మాత వై. రవిశంకర్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించారు. "పుష్ప 3'ని 2028లో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నాం. అల్లు అర్జున్ ప్రస్తుతం తను చేయబోయే ప్రాజెక్ట్ పనుల్లో నిమగ్నమై ఉన్నారు" అని ఆయన తెలిపారు.

సంక్రాంతి కానుకగా మెగాస్టార్ సినిమా

- అనిల్ రావిపూడి



మెగాస్టార్ చిరంజీవి హీరోగా తను దర్శకత్వం వహిస్తున్న చిత్రం వచ్చే సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వస్తుందని ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెలిపారు. తన ఆరాధ్య దైవం సింహాచలం వరాహలక్ష్మీ నృసింహస్వామి సన్నిధిలో ఆదివారం ఆయన సినిమా స్క్రిప్ట్‌నకు ప్రత్యేక పూజలు చేయించారు. తన బృందంతో కలిసి ఆదివారం ఉదయం సింహాచలం చేరుకున్న అనిల్ రావిపూడి ముందుగా ఆలయంలో కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం అంతరాలయంలో స్క్రిప్ట్‌నకు ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ మెగాస్టార్ ఇమేజ్‌కు తగ్గట్లుగా ఈ సినిమాకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే 90 శాతం స్క్రిప్ట్ వర్క్ పూర్తయిందని, మరో నెలలో జుల్లో సెట్స్‌మీదకు వెళ్తామన్నారు. మూడు నెలల షూటింగ్ పార్టు అనంతరం, పోస్టు ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసుకుని వచ్చే సంక్రాంతికి సినిమాను విడుదల చేయాలని నిర్ణయించామన్నారు. మెగాస్టార్ సినిమాల్లో పాటలు, సంగీతానికి ఉండే ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని భీమ్స్‌ను సంగీత దర్శకుడిగా ఎంచుకున్నామన్నారు. ప్రముఖ నేపథ్య గాయకుడు రమణ గోగులతో పాటలు పాడించాలని నిర్ణయించామని తెలిపారు.

సింహాచలం (ఆంధ్రజ్యోతి)



కొత్త తేదీన జాన్వీ చిత్రం



వరుణ్ ధావన్, జాన్వీకపూర్ జంటగా నటిస్తున్న రొమాంటిక్ ఎంటర్‌టైనర్ 'సన్నీ సంస్కారీ కీ తులసీ కుమారి'. ఈ చిత్రం విడుదల తేదీ మారింది. ముందు ప్రకటించిన విధంగా ఈ చిత్రం ఈ ఏడాది ఏప్రిల్‌లో విడుదలవ్వాల్సి ఉంది. అయితే సెప్టెంబర్ 12న ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు నిర్మాణసంస్థ ధర్మా ప్రొడక్షన్స్ ఆదివారం ప్రకటించింది. కుటుంబ అనుబంధాలు, ప్రేమ, భావోద్వేగాల మిళితంగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని యూనిట్ పేర్కొంది. 'బవాల్' తర్వాత వరుణ్, జాన్వీ జంటగా నటిస్తున్న చిత్రమిది. శశాంక్ ఖేతన్ దర్శకత్వం వహిస్తున్నారు. రోహిత్ సరాఫ్, సన్యా మల్హోత్రా కీలకపాత్రలు పోషిస్తున్నారు.

రెహ్మాన్‌కు అస్వస్థత

- చికిత్స అనంతరం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ అవార్డు గ్రహీత ఏ. ఆర్ రెహ్మాన్ ఆదివారం ఉదయం స్వల్ప అస్వస్థతకు లోనయ్యారు. వెంటనే ఆయన్ను చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు. ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత ఆయన డిశ్చార్జ్ అయ్యారు. డీహైడ్రేషన్, గ్యాస్ట్రిక్ సమస్య కారణంగా ఆయన ఒకింత అస్వస్థతకు గురవ్వడంతో, ఇందు కోసం చికిత్స తీసుకున్నారని రెహ్మాన్ సోదరి రెహానా వెల్లడించారు. 'డీ హైడ్రేషన్, గ్యాస్ట్రిక్ ట్రబుల్ కారణంగా రెహ్మాన్ అస్వస్థతకు గురయ్యారు. చికిత్స తర్వాత కోలుకున్నారు. మధ్యాహ్నం ఆయనను డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపించాం' అని వైద్యులు పేర్కొన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ హాస్పిటల్ నిర్వాహకులకు ఫోన్ చేసి రెహ్మాన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.


మాజీ భార్య అనొద్దు : సైరా బాను



రెహ్మాన్ అనారోగ్యానికి గురయ్యారంటూ వచ్చిన వార్తలపై ఆయన భార్య సైరా బాను స్పందించారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. అలాగే, తన గురించి ప్రస్తావించేటపుడు రెహ్మాన్ మాజీ భార్య అని పిలవొద్దు అని ఆమె కోరారు. తాము ఇంకా అధికారికంగా విడాకులు తీసుకోలేదన్నారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నానని, అందుకే రెహ్మాన్‌కు దూరంగా ఉంటున్నాననీ ఆమె వెల్లడించారు.

చెన్నై (ఆంధ్రజ్యోతి)

ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు



ప్రదీప్ మాచిరాజు కథానాయకుడిగా నటిస్తున్న ప్రేమకథా చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. దీపికా పిల్లి కథానాయిక. మాంక్స్ అండ్ మంకీస్ బేనర్పై రూపొందుతున్న ఈ చిత్రానికి నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. చిత్రబృందం ఆదివారం విడుదల తేదీని ప్రకటించింది. ఏప్రిల్ 11న 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూనిట్ విడుదల చేసింది. కొత్త తరహా ప్రేమకథతో తెరకెక్కిన చిత్రమిదనీ, కుటుంబ ప్రేక్షకులను, యువతను ఆకట్టుకునే హంగులతో తెరకెక్కించామనీ మేకర్స్ తెలిపారు. వెన్నెల కిశోర్, సత్య, గెటప్ శ్రీను కీలకపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రధన్ సంగీతం అందిస్తున్నారు. కథ, మాటలు: సందీప్ బొల్లా, సినిమాటోగ్రఫీ:ఎంఎన్ బాల్‌రెడ్డి, ఎడిటర్: కోదాటి పవన్‌కల్యాణ్

బగళాముఖి అమ్మవారి సన్నిధిలో జస్టిస్ రజని

పిట్టలవానిపాలెం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు గ్రామంలో వేంచేసియున్న శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త, న్యాయమూర్తి జస్టిస్ పి.రజని, వెంకటరత్నాకరరెడ్డి దంపతులు ఆదివారం విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సంబంధించి కార్యనిర్వహణాధికారికి లిఖితపూర్వకంగా అనేక సూచనలు చేశారు. మీ సూచనల



శ్రీ బగళాముఖి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త, న్యాయమూర్తి జస్టిస్ పి.రజని, వెంకటరత్నాకరరెడ్డి దంపతులు

ను ఉన్నతాధికారుల అనుమతితో తప్పనిసరిగా పాటిస్తానని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డీవో చంద్రశేఖరనాయుడు, బాపట్ల తహసీల్దార్ షేక్.సలీమా, పిట్టలవానిపాలెం తహసీల్దార్ ధూళ్ళిపూడి వెంకటేశ్వరరావు, పోలీసు, రెవెన్యూ, గ్రామపంచాయతీ అధికారులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప లోకాయుక్త, న్యాయమూర్తి జస్టిస్ పి.రజని దంపతులను ఆలయం తరపున దుశ్శాలువా, శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

విద్యార్థులకు టాబ్లెట్స్ విక్రయిస్తున్న మహిళ అరెస్టు



టాబ్లెట్స్‌ను స్వాధీనం చేసుకున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పీ గీతిక

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామం వృక్షనగర్‌లో అక్రమంగా విక్రయిస్తున్న టాబ్లెట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ పి.గీతికలు ఆదివారం పట్టుకున్నారు. సీఐ గీతిక తెలిపిన వివరాలు ప్రకారం... గ్రామంలో పోలా విజయలక్ష్మి అనే మహిళ విద్యార్థులకు టాబ్లెట్స్ విక్రయిస్తుందని సమాచారం వచ్చిందన్నారు. వైద్యులు వీటిని పెయిన్ కిల్లర్స్‌గా ఇస్తుంటారని, అయితే ఇక్కడ ఈ టాబ్లెట్స్ ఎక్కువగా వేసుకుంటే యువత మత్తులోకి వెళతారని చెప్పి విక్రయిస్తున్నారు. వీటిని వినియోగించటం వల్ల గుండెపోటు కూడా వచ్చే ప్రమాదం ఉందని చెప్పారు. ఏవిధమైన అనుమతులు లేకుండా విద్యార్థులకు వీటిని విక్రయిస్తున్నట్లు గుర్తించి ఆమె వద్ద ఉన్న 1600 టాబ్లెట్స్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రభుదాసు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ టాబ్లెట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు అప్పగించారు.

వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు

ఆర్‌సి.నెం. 64/2025 | తేది: 15-03-2025

టెండరు నోటీసు

వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు మార్కెట్ యార్డు, గుంటూరు నందు వివిధ ప్రదేశములలో LED డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయుటకు ఆసక్తి మరియు అర్హత కల్గిన సంస్థల వారి నుండి టెండర్లు ఆహ్వానించడమైనది.
టెండరు షెడ్యూలు ఇచ్చుతేది: దే. 17-03-2025 నుండి 20-03-2025 సాయంత్రం గం॥5.00 వరకు
టెండరు దాఖలు తేది : దే. 21-03-2025 ఉదయము గం॥ 10.30 నుండి మధ్యాహ్నము గం॥ 1.00 వరకు
టెండరు తెరచు తేది : దే. 21-03-2025 సాయంత్రం గం॥ 4.00 లకు.
ఇతర వివరములకు మరియు టెండరు షెడ్యూల్సుకు కార్యాలయపు పనిదినములు నందు పనివేళలలో సంప్రదించవలెను.

సం/- A. భార్గవ తేజ, I.A.S. జాయింట్ కలెక్టరు మరియు పర్సన్ ఇన్-ఛార్జీ వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు
సం/- A. చంద్రిక, ఉన్నత శ్రేణి కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటి, గుంటూరు

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

ఉద్యోగావకాశాలు

➡ ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు 3 Years అనుభవం కలిగిన marketing representative కావలెను. ప్రొడక్ట్ : sanitary napkins Contact number : 7386603903
AJG-204461

➡ బియ్యం షాపు నందు పనిచేయుటకు గుమాస్తా కావలెను. వయస్సు : 30సం॥లోపు యువకులు కావలెను. అడ్రస్ : పెంట సీతా వరలక్ష్మి ట్రేడర్స్ స్టాల్ గర్ల్స్ హైస్కూల్ ఎదురు, నగరం పాలెం గుంటూరు. జీతం : 15000/-
AJG-210514

➡ Wanted Teachers Qul: Graduate/ PG with B.Ed (EM) Sub : NS, PS, ENG, Social Wanted DTP Operator Typing : Tel, Hin, Eng exp Page Maker & Photoshop, Maxmuller Global Education, Guntur. Cont : 94941 61313.
AJG-210512

పొలం అమ్మకము

➡ పల్నాడు జిల్లా, సంతగుడిపాడు, అద్దంకి హైవే దగ్గరగా NSP కాలువ ప్రక్కన 4 ఎకరాలు అమ్మకానికి కలవు. సంప్ర॥ 92464 81507.
AJG-210496

అమ్మకము

➡ గుంటూరు అమరావతి రోడ్డు, గోరంట్ల అంజలీ 1 అప్రూవల్ వెంచర్ నందు పడమర ఉత్తరం 40 ft రోడ్డులో 138 గజాలలో 2BHK G+1 అమ్మకానికి కలదు. సంప్ర॥ 72888 44999.
AJG-210515

➡ గుంటూరు యనమదల దగ్గర 1050 Sq.F. First Floor 2 Bed Rooms వెంకటేశ్వర అపార్ట్‌మెంట్ నందు 22 లక్షలు అమ్మబడును. సంప్ర॥ 96032 79011.
AJG-210513


గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➡ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-209327

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.
పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి



సదా మీ సేవలో
అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న **ఆంధ్రజ్యోతి**కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	98852 71281
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	91103 23914
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

ఉడుతకే... సాయం

తెనాలి, మార్చి 16, (ఆంధ్రజ్యోతి): సాక్షాత్తు శ్రీరాముడికే లంకకు వారధి కట్టే విషయంలో సాయం అందించిన ఉడుతకు ఇక్కడ ఓ జంతు ప్రేమికుడు సాయమందించాడు. అతను చేసిన సాయానికి కృతజ్ఞతగా ఆ రెండు ఉడుత పిల్లలు అతనిని వదలకుండా అతనిపైకే ఎక్కి ఆడుకోవటం, తోలినా వెళ్లకుండా చుట్టూ తిరుగుతుండటం చూపరులను ఆశ్చర్యానికి గురిచేసింది. తెనాలిలోని జంతు ప్రేమికుడు తన్నీరు శివశంకర్‌కు సామాజిక సేవకుడు, జంతు ప్రేమికుడుగా మంచి పేరుంది. ఆదివారం తన దుకాణం దగ్గర బయట కూర్చుని ఉంటే, రెండు ఉడుత పిల్లలు తన చుట్టూ తిరగటం గమనించాడు. తల్లి కనిపించకపోవటం, అవి ఆకలితో ఉన్నట్టు గుర్తించి పాలు కొనితెచ్చి, ఒక సిరంజ్‌తో పాలు పట్టి వాటికి అందించాడు. అయితే అవికూడా అంతే ఆకలితో సిరంజ్‌ను పట్టుకుని వదలకుండా పాలన్నీ తాగేయటం చూస్తే వాటి ఆకలి ఒకింత బాధను కలిగించింది. అయితే పాలు తాగిన తర్వాత వెళ్లిపోకుండా ఆ రెండు ఉడుత పిల్లలు అతని చుట్టూనే తిరుగుతూ ఉండిపోయాయి.





ఉడుతలకు సిరంజ్‌తో పాలుపడుతున్న శివశంకర్

ఇక మొదలెడదామా...!

- సెలవులు ఇవ్వకుండానే ఇంటర్ తరగతులు
- 24 నుంచి తరగతులని ఆదేశాలు
- అనధికార అడ్మిషన్ టెస్టులు మొదలు

గుంటూరు (విద్య) మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ముగిసి వారం రోజులు కాకుండానే ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభించేందుకు ప్రైవేట్ కళాశాలలో ప్రయత్నాలు ప్రారంభించాయి ఇప్పటికే విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఫోన్లకు సమాచారం పంపి తరగతులకు పంపించాలని ఒత్తిడి తెస్తున్నాయి. ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ఈనెల ఒకటి నుంచి ప్రారంభమై ఈనెల 13తేదీతో ముగిశాయి. ఉమ్మడి జిల్లాలో దాదాపు 65 వేల మంది విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షలు ముగిసి వారం రోజులు కాకుండానే ద్వితీయ సంవత్సరం తరగతులు ప్రారంభం కానున్నాయని సమాచారం పంపడంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. సంవత్సరం మొత్తం తీవ్ర ఒత్తిడి మధ్య చదివిన విద్యార్థులకు కనీసం నెలరోజులు కూడా సెలవులు ఇవ్వకపోవడంతో వారు మానసికంగా కుంగుబాటుకు గురి అవుతున్నారు. దీనికితోడు ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలల్లో తరగతులు ఉదయం ఏడు గంటలకు ప్రారంభమై సాయంత్రం 8 గంటల వరకు నిర్వహిస్తారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారు. కనీసం సెలవు రోజుల్లో కూడా వారిని వదలకుండా క్లాసులు నిర్వహించడం మరింత ఆందోళన పరిచే విషయం.

అనధికార టెస్టులకు రంగం సిద్ధం

ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు అడ్మిషన్ల కోసం ఎటువంటి టెస్టు నిర్వహించరాదు. అయితే కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలు ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు టెస్టులు నిర్వహించి తమ సంస్థల్లో అడ్మిషన్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశాయి. ఈ విషయం గురించి ఇంటర్ బోర్డు, పాఠశాల విద్యాశాఖ అధికారులకు తెలిసినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఇప్పుడు క్లాసులు నిర్వహిస్తే, ఒక వైపు మండే



ఇటీవల పరీక్షలు పూర్తిచేసుకుని వస్తున్న ఇంటర్ విద్యార్థులు

ఎండలు, మరోవైపు తరగతి గదుల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. రెగ్యులర్‌గా ఇంటర్ తరగతులు ప్రారంభం అయ్యే నాటి కి దాదాపు నగం సిలబస్ పూర్తి అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేశా ర ని, దీంతో విద్యార్థులు తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని ఓ కార్పొరేట్ కళాశాలలో పనిచేసే అధ్యాపకుడు ఆందోళన వ్యక్తం చేశాడు. ఇంకోవైపు తరగతులకు పంపకపోతే "మీ పిల్లలు చదువులో వెనుకబడిపోతారని" తల్లిదండ్రులను మానసికంగా బ్లాక్ మెయిల్ చేసేస్థాయికి ప్రైవేటు,కార్పొరేట్ కళాశాలలు చేరాయి. ఇప్పటికైనా ఇంటర్ బోర్డు అధికారులు ఇటువంటి వాటిపై దృష్టి సారించాలని విద్యార్థి సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

'సాయి సాధన' బాధితుల వాంగ్మూలం నమోదు

నరసరావుపేట లీగల్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి), భారీగా డిపాజిటర్లను, చిట్ చందాదారులను మోసగించిన కేసులో సాయి సాధన చిట్‌ఫండ్ నిర్వాహకుడు పాలడుగు పుల్లారావుపై నమోదైన కేసుల దర్యాప్తు వేగం పుంజుకుంది. అధికారికంగా 500మంది బాధితులు ఇప్పటివరకు తేలారు. వీరిలో ఇప్పటివరకు 300మంది తమ వాంగ్మూలాలను సంబంధిత అధికారులకు అందజేశారు. గత మూడు రోజులుగా నరసరావుపేట మొదటి పట్టణ పోలీస్‌స్టేషన్లో మకాంవేసిన సిట్ బృందానికి 100మంది బాధితులు తమ వాంగ్మూలాలను ఇచ్చినట్లు సమాచారం. అధికారికంగా చిట్‌ఫండ్ చందాదారులకు 47 కోట్ల రూపాయల మేరకు బకాయి ఉందని, పుల్లారావుకు రావాల్సిన నగదు రూ.12కోట్ల మేరకు ఉన్నట్లు సమాచారం. బాధితులు ఈ విషయమై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును, మంత్రి లోకేశ్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడంతో.. ఈ కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ప్రభుత్వం కేసు దర్యాప్తునకు ఐపీఎస్ వకుల్‌జిందాల్ అధ్యక్షతన సిట్‌ను ఏర్పాటుచేసింది. ఈ మేరకు కేసు దర్యాప్తు యావత్తు సిట్ బృందం చేతికి చేరింది. సిట్ బృందం మూడు విభాగాలుగా కేసును అన్నికోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేసి, డిపాజిటర్ల సొమ్ము తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకుంటోంది. కాగా ముందస్తు బెయిల్ కోసం పుల్లారావు కుటుంబ సభ్యులు దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్ ఈ నెల 17వ తేదీన విచారణకు రానుంది.

కర్ణాటక మిర్చి కట్టడి!

- వాటి వలనే ఇక్కడి రకాలకు ధర రావడం లేదని రైతుల భావన
- అక్కడి నుంచి ఎక్కువగా మిర్చిని తెప్పించడంలో వ్యాపారుల పాత్ర
- ఈ వారంలోనే మార్కెటింగ్ శాఖ నిర్ణయం తీసుకునే అవకాశం

గుంటూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): ఇబ్బడిముబ్బడిగా గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ(మిర్చియార్డు)ని ముంచెత్తుతోన్న కర్ణాటక రాష్ట్ర మిర్చిని కొంతమేరకు కట్టడి చేయాలని మార్కెటింగ్ శాఖ భావిస్తున్నది. మార్కెట్‌కి నిత్యం రైతులు తీసుకొస్తున్న లక్షా 30 వేలకు పైగా మిర్చి టిక్కీల్లో 50 శాతం వరకు ఆ రాష్ట్రానికి చెందిన రైతులు తీసుకొస్తున్నవే ఉంటున్నాయి. పైగా అవి అధిక తేమ శాతంతో కూడుకుని ఉంటుండటంతో వ్యాపారస్థులు ధర పెంచడం లేదు. ఆ మిరపకాయలను కోల్డ్‌స్టోరేజ్‌లలో కూడా నిల్వ చేయలేని పరిస్థితి ఉండటంతో వ్యాపారస్థులు నిర్ణయించిన ధరకు విక్రయిస్తున్నారు. దీంతో ఉమ్మడి కర్నూలు, ప్రకాశం, గుంటూరు జిల్లాల నుంచి రైతులు తీసుకొస్తున్న మిర్చికి కూడా ధర రావడం లేదు.

ప్రస్తుతం మిర్చియార్డుకు ఎక్కువగా కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి, హుబ్లీ, హోస్‌పేట తదితర ప్రాంతాల నుంచి రైతులు మిర్చిని ఎక్కువ మోతాదులో తీసుకొస్తున్నారు. వీళ్లతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని నల్గొండ చుట్టుపక్కల నుంచి కూడా రైతులు మిర్చిని ఇక్కడికి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. ఇందుకు కారణం ఆయా రాష్ట్రాలతో పోల్చితే ఇక్కడ వ్యాపారస్థులు ఎక్కువ సంఖ్యలో ఉండటం, మిర్చిని అమ్మిపెట్టిన రోజునే నగదుని వాళ్ల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తుండటమే. అయితే ప్రస్తుతం అక్కడి రైతులు మూడో కోత మిరపకాయలను తీసుకొస్తు న్నారు. సరిగా ఆరబెట్టకుండా తెచ్చేస్తున్నారు. అలానే వాటిల్లో తాలుకా యల శాతం కూడా ఎక్కువగానే ఉంటున్నది. ఈ మిర్చి టిక్కీలను విప్పి చూస్తూనే ఎక్స్‌పోర్టర్లు ధర తగ్గించేస్తున్నారు. అలానే బంగ్లాదేశ్‌లో రంజాన్ పండగ కారణంగా అక్కడి నుంచి దిగుమతి ఆర్డర్లు తక్కువగా ఉంటున్నాయని మిర్చి కమీషన్ వ్యాపారి పమిడి కృష్ణ తెలిపారు.

వారంలో ఐదు రోజులు మాత్రమే వాణిజ్యం జరిగే



గుంటూరు మిర్చియార్డులో వ్యాపారస్థుల అంచనా ప్రకారం కర్ణాటక నుంచి లక్షన్నర టిక్కీల వరకు వస్తున్నాయి. తెలంగాణ నుంచి 15 వేల టిక్కీల వరకు వస్తున్నట్లు చెబుతున్నారు. వీటి ప్రభావం మార్కెట్‌పై గణనీయంగా ఉంటున్నది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాల నుంచి మిర్చిని ఏప్రిల్ మొదటి వారం వరకు కట్టడి చేయాలని మార్కెటింగ్ అధికారులు భావిస్తున్నారు. కోత జరిగిన తర్వాత కనీసం మూడు వారాల పాటైన ఎండబెట్టుకుని తీసుకురావాలని కోరేందుకు సిద్ధమయ్యారు. దీనివలన ఇక్కడి మిర్చి రకాలకు డిమాండ్ పెరిగి ధర క్వింటాల్ రూ. 15 వేలు దాటిపోతుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తేజ రకం మిర్చికి రూ. 11,500 మాత్రమే లభిస్తున్నది. టాప్ క్వాలిటీ అయితే రూ. 13 వేలు వస్తున్నది. మిగిలిన రకాలకు రూ. 9,500 నుంచి రూ. 11,500 వరకే ధర లభ్యమౌతున్నది.

ఐక్య పోరాటాలకు సమాయత్తం కావాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

గుంటూరు(తూర్పు), మార్చి 16(ఆంధ్రజ్యోతి): అణగారిన వర్గాలు, కష్టజీవులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగం భవన్‌లో ఆది, సోమవారం రెండు రోజుల పాటు జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయూ) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశాల్లో రామకృష్ణ ప్రసంగించారు. దేశంలో పేదరికాన్ని తగ్గించే ఎటువంటి చర్యలు కనబడటం లేదన్నారు. వ్యవసాయ కార్మికులు కోట్లాది మంది ఉన్నారని, వారికి 200 పనిదినాలు కల్పించాలని, దానికి బడ్జెట్లో రూ.4.50 లక్షల కోట్లు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నప్పటికీ కేవలం రూ.85 వేల కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. సంక్షేమ కార్యక్రమాలకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించడంతో పాటు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అంటూ పాలనను నిర్లక్ష్యం చేస్తున్నాడని విమర్శించారు. 'ఉపాధి హామీ పథకం అమలు-అడ్డంకులు-మన కర్తవ్యం', గ్రామీణ కష్టజీవులు-సంక్షేమం అభివృద్ధి- సామాజిక న్యాయం' అనే అంశాలపై లిఫ్టిక్ సంస్థ



సమావేశంలో మాట్లాడుతున్న కే రామకృష్ణ, పాల్గొన్న సీపీఐ నాయకులు

డైరెక్టర్ చక్రధర్ బుద్ధ, డీఆర్డీఏ ప్రాజెక్టు మేనేజర్ కిరణ్ కుమార్ మాట్లాడారు. సమావేశానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్ కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీహెచ్ ప్రభాకర్, ఆవుల శేఖర్, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, జంగాల అజయ్‌కుమార్, కాబోతు ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైళ్లలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి తనిఖీలు

సౌకర్యాలు, ఆహార పదార్థాల నాణ్యత పరిశీలన



సత్తెనపల్లి సబ్ జైలును తనిఖీ చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి

సత్తెనపల్లి, గురజాల లీగల్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): సత్తెనపల్లి, గురజాల సబ్‌జైళ్లను ఆదివారం గుంటూరు జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి పార్థసారథి తనిఖీ చేశారు. ఆయా జైళ్ల పరిసరాలను పరిశీలించి, రిమాండ్‌లో ఉన్న ఖైదీలతో మాట్లాడారు. సత్ ప్రవర్తనతో మెలగాలని వారికి సూచించారు. ఆర్థిక స్థోమత లేక న్యాయ సహాయం అవసరమైన నిందితులకు ఉచితంగా అందిస్తామన్నారు. జైళ్లలో ఉన్న సౌకర్యాలను, ఆహారం, సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జియావుద్దీన్, సత్తెనపల్లి సివిల్ జడ్జి వీ విజయకుమార్‌రెడ్డి, ప్రధాన సివిల్ జడ్జి కౌషిత్ హుస్సేన్, ప్యానల్ న్యాయవాది బీఎల్ కోటేశ్వరరావు, సత్తెనపల్లి సబ్ జైలు సూపరింటెండెంట్ వెంకటరత్నం, గురజాల సబ్‌కోర్టు న్యాయమూర్తి వై శ్రీనివాసరావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పీ అలేఖ్య, జైలు విజిటింగ్ న్యాయవాది కలివెల ప్రభుదాసు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం శ్రీనివాసరెడ్డి, న్యాయవాది చెన్నకేశవరావు, సబ్‌జైలు సూపరింటెండెంట్ అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో డిజిటల్ చెల్లింపులేవి..?

కేవలం నగదు వసూళ్లే....

గుంటూరు కార్పొరేషన్, తెనాలి అర్బన్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మున్సి పల్, కార్పొరేషన్ కార్యాలయాల్లో ఆస్తి పన్ను చెల్లింపులకు కౌంటర్లలో కేవలం నగదు మాత్రమే స్వీకరిస్తున్నారు. పన్నుల చెల్లింపులో పలు శాఖలు ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలను, మొబైల్ ఫోన్ ద్వారా గూగుల్ పే, ఫోన్ పే సౌలభ్యాలు ఉన్నప్పటికీ వాటిని చెల్లింపు దారులకు అందుబాటులోకి తేవడంలో మున్సిపల్ శాఖ విఫలమైంది. గతంలో ఉన్న పుర సేవా యాప్ కూడా తొలగించారు. ఈ యాప్ ద్వారా పన్ను చెల్లించడంతో పాటు గతంలో చెల్లించిన వివరాలు, రశీదులు కూడా లభ్యమయ్యేవి. ఆన్‌లైన్‌లో సీడీఎంఏ పేమెంట్ విభాగం ఉన్నప్పటికీ సక్రమంగా పని చేయడం లేదంటున్నారు. కేవలం నగదు మాత్రమే కౌంటర్‌లలో తీసుకుండటంతో వడ్డీ ఎంతో తెలియక తక్కువ తీసుకు వెళ్లే చెల్లింపుదారులు నగదు కోసం మళ్లీ ఏటీఎంల వద్దకు వెళ్లాల్సి వస్తోంది.

రాష్ట్రంలోని నాలుగో పెద్ద నగరంగా పేరుపొందిన గుంటూరు నగర పాలక సంస్థ కూడా ఆ దిశగా అడుగులు వేయడం లేదు. దీంతో గుంటూరు పట్టణ ఆస్తి పన్ను చెల్లింపుదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. గుంటూరు మార్కెట్ వద్ద గల ప్రధాన కార్యాలయం, బృందావన్ గార్డెన్స్‌లోని సర్కిల్ కార్యాలయం వద్ద మాత్రమే ఆస్తి పన్ను చెల్లించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఆ కౌంటర్ల వద్ద ఆస్తిపన్ను చెల్లింపు దారులు గంటలకొద్దీ క్యూ లైన్‌లో వేచి ఉండి పన్ను చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. అంతేకాదు వేసవిలో వడదెబ్బ ఇబ్బంది కూడా లేకపోలేదు.

జీఎంసీ కౌంటర్లలో పనిచేస్తున్న సిబ్బంది గతంలో పన్ను చెల్లింపు దారులకు నకిలీ రసీదులిచ్చి, ఆ నగదును స్వాహా చేసిన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆన్‌లైన్ ప్లాట్‌ఫాంలను నగదు చెల్లింపులకు అందుబాటులోకి తేవాలని చెల్లింపుదారులు కోరుతున్నారు.

నేడు ఎన్టీఆర్ వైద్య సేవ ఉద్యోగుల విధుల బహిష్కరణ

గుంటూరు మెడికల్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకంలో పని చేస్తున్న ఉద్యోగులు తమ ప్రధాన సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా విధులు బహిష్కరిస్తున్నట్లు ఏపీ వైద్యసేవ ఎంప్లాయిస్ జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమారి, గుంటూరు జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం విధులు బహిష్కరించి జిల్లా సమన్వయ అధికారి కార్యాలయం దగ్గర శాంతియుత నిరసన తెలియజేస్తున్నామన్నారు.

ఉద్యమ బాటలో.. ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం

- రాష్ట్ర అధ్యక్షుడు ఆస్కారరావు వెల్లడి

గుంటూరు మెడికల్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ 28 ఆర్థికేతర అంశాలను తక్షణం పరిష్కరించాలని కోరుతూ త్వరలో ఉద్యమబాట పడుతున్నట్లు ఏపీ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీ ఆస్కారరావు ప్రకటించారు. కలెక్టరేట్ పక్కన గల డ్రైవర్స్ అసోసియేషన్ భవన్‌లో ఆదివారం జరిగిన ఏపీ ప్రజారోగ్య వైద్య



మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆస్కారరావు

ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల బ్రాంచి అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆస్కారరావు మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని గతంలో పలుసార్లు ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా తెలియజేసినా నేటికి ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. త్వరలో తమ సంఘం తరపున ప్రభుత్వానికి సమ్మె నోటీసు జారీ చేసి, 15 రోజుల తర్వాత దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టీడీకే సాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జే అహోరేన్, ముఖ్య సలహాదారు ఎస్వీ రమణ, కోశాధికారి ఎస్ బాబా సాహెబ్, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, కృష్ణారెడ్డి, సయ్యద్ చాంద్ బాషా, దుర్గా ప్రసాద్, సత్యనారాయణబాబు, అపరంజమ్మ, శేష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించి వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్ణయించారు.

బైకు అదుపుతప్పి వ్యక్తి మృతి



వెంకటసత్యం (ఫైల్)

వెల్దుర్తి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల కేంద్రమైన వెల్దుర్తిలో ఆదివారం జరిగింది. మండలంలోని గుండ్లపాడుకు చెందిన ఉప్పుతోళ్ల వెంకటసత్యం (23), మంజుల నవీన్, మణికంఠలు మండలంలోని ఉప్పలపాడు నుంచి ద్విచక్ర వాహనంపై వెల్దుర్తి వస్తున్నారు. వెల్దుర్తిలోని కళ్యాణ మండపం వద్ద బైకు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో వెంకటసత్యం అక్కడికక్కడే మృతిచెందగా నవీన్, మణికంఠలకు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న వెల్దుర్తి పోలీసులు వెంకటసత్యం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్లలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సాగర్ ప్రాజెక్టు నీటి సమాచారం

విజయపురిసౌత్, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ప్రాజెక్టు నీటి మట్టం ఆదివారం నాటికి 519.20 అడుగులు ఉంది. ఇది 147.82 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 8023 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 8454 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, మొత్తం ఔట్‌ఫ్లో వాటర్‌గా 18,277 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.25 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	91, 99, 110
చికెన్ విత్ స్కిన్(కిలో)	176.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	186.00

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292

విద్యార్థులను నిర్మాణాత్మకంగా తీర్చిదిద్దటమే లక్ష్యం

● ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నూజెండ్ల శ్రీనివాసరావు

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థుల సమస్యలపై పోరాటం చేయటంతోపాటు వారిని జాతీయ భావాలతో కూడిన నిర్మాణాత్మకంగా తీర్చిదిద్దటమే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లక్ష్యమని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడుడాక్టర్ నూజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని కాపు కల్యాణ మండపంలో ఆదివారం ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విశ్రాంత రీడర్ డాక్టర్ యు.వరలక్ష్మి అధ్యక్షత వహించి జ్యోతిప్రజ్వలన చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శ్రీనివాసరావు మాట్లాడుతూ యువత సమాజంలో రుగ్మతలు రూపుమాపటానికి ఏవిధంగా ముందుకెళ్ళాలో సూచించారు. దక్షిణ భారత సంఘటన కార్యదర్శి ఎస్.శివకుమార్ మాట్లాడుతూ ఐటీఐ నుంచి ఐఐటీ వరకు అన్ని రంగాలలో విద్యార్థులు పనిచేసేలా దేశవ్యాప్తంగా 14 విభాగాలు ఏర్పాటు చేసి విద్యార్థులను సంఘటిత పరిచి వారిలో జాతీయతా భావాన్ని పెంపొందిస్తూ బావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఏబివిపి రాష్ట్రప్రధాన కార్యదర్శి యాగంటి వెంకటగోపి మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తి నిర్వీర్యం చేసిందన్నారు. సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబరు సూళ్ళూరు యచ్చేంద్ర, వివేకా సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళీకృష్ణ, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, న్యాయవాది కళ్ళం హరినాధరెడ్డి, అఖండ ఫౌండేషన్ అధ్యక్షుడు విన్నకోట సురేష్, నంగు ఏడుకొండలురెడ్డి, వల్లూరి భావన్నారాయణ, మామిడి రాజశేఖర్, బాలాజి, బిల్లూరి భావన్నారాయణ, లక్ష్మీనారాయణ, బూర్లె రత్తయ్య, బూర్లె అనీల్‌కుమార్, బూర్లె శ్రీనివాసరావు, లేళ్ళ సుధాకర్, జీవీఎల్ మోహన్‌గౌడ్, ఎన్.సుమన్, పవన్, రఘు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ సరస్వతి అమ్మవారు, స్వామివివేకానంద పటాలకు పుష్పాంజలి ఘటించారు.



స్వామివివేకానంద పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నూజెండ్ల శ్రీనివాసరావు, డాక్టర్ యు.వరలక్ష్మి తదితరులు

ప్రభుత్వ భూములు కాపాడండి : మేకల

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎదురు ఉన్న ప్రభుత్వ భూములను కాపాడి జాయింట్ కలెక్టర్ కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని అఖిలభారత రైతుకూలీసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మేకల ప్రసాద్ డిమాండ్ చేశారు. స్థానిక బీఎస్పీ కార్యాలయంలో ఆదివారం భూపోరాట కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అక్కడ నివాసం ఉంటున్న వారికి వసతులు కల్పించకుండా అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో పాలకులు దీనిపై స్పందించి పేదలకు న్యాయం చేయాలని కోరారు. పడమర బాపట్ల పంచాయతీలోని ప్రభుత్వ భూములను నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ గుదే రాజారావు, వీధి వ్యాపారుల సంఘం బాపట్ల అధ్యక్షుడు నారాయణ, పీవోడబ్ల్యూ డివిజన్ కార్యదర్శి ముప్పల పల్లవి, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎస్‌డీ హాఫీజ్ పాల్గొన్నారు.



శ్రీబగళాముఖి అమ్మవారిని దర్శించుకున్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానందస్వామి

శ్రీబగళాముఖిని దర్శించుకున్న శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామి

పిట్టలవానిపాలెం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : పెనుగొండ క్షేత్రంలో గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పీఠాధిపతి శ్రీప్రజ్ఞానంద సరస్వతి స్వామి తిరుమల పాదయాత్ర సందర్భంగా ఆదివారం చందోలు గ్రామంలో ఉన్న శ్రీబగళాముఖి అమ్మవారిని దర్శించుకున్నారు. పీఠాధిపతులకు ఆలయ సంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారి పూజా కార్యక్రమానికి ఆలయ కార్యనిర్వాహణాధికారి జి.నరసింహమూర్తి ఆహ్వానం పలికారు. ఈ దేవస్థానానికి సంబంధించిన విషయాలను ఈవో జి.నరసింహమూర్తి ద్వారా తెలుసుకొని ఆలయానికి విచ్చేసిన భక్తకోటికి అనుగ్రహభాషణం గావించారు. ఆయన వెంట పరిసర గ్రామాల నుంచి అనేక మంది ఆర్యవైశ్య ప్రముఖులు పాదయాత్రలో పాల్గొన్నారు. శ్రీప్రజ్ఞానంద స్వామికి దేవస్థానం తరుపున అమ్మవారి జ్ఞాపికను అందజేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.నరసింహమూర్తి తెలిపారు.

కర్లపాలెం చేరుకున్న పాదయాత్ర

కర్లపాలెం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి శ్రీ ప్రజ్ఞానంద సరస్వతి స్వామివారు పెనుగొండ నుంచి తిరుమల పాదయాత్రలో భాగంగా కర్లపాలెం వాసవి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. స్వామికి ప్రభుత్వలాంఛనాలతో ఆర్యవైశ్యకల్యాణ మండపం వద్ద అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ దంపతులు అదేవిధంగా ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు తూనుగుంట్ల వెంకటసుబ్బారావు తదితరులు స్వాగతం పలికారు.


సినిమా సంభాషణల నిఘంటువు సముద్రాల రాఘవచార్య

● సాహితి భారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : సముద్రాల రాఘవచార్య సినిమా సంభాషణల నిఘంటువు అని, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. సముద్రాల రాఘవచార్య 57వ వర్ధంతి కార్యక్రమంలో సాహితిభారతి కోశాధికారి ఆదంషఫి, ఉపాధ్యక్షుడు మర్రి మాల్యాద్రిరావు మాట్లాడుతూ సముద్రాల రాఘవచార్య సుమారు 100 చిత్రాలకు సంభాషణలు, వెయ్యిపై చిలుకు పాటలు రచించారని అన్నారు. కార్యక్రమంలో ఎన్.కృష్ణ, కామరాజు కాళీదాసు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తిలు సముద్రాల రాఘవచార్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వీధి కుక్కలకు శస్త్రచికిత్స పారంభం : కమిషనర్

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): వీధి కుక్కలకు శస్త్రచికిత్స చేసే ప్రక్రియ ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. పట్టణంలోని మూడో వార్డు రాజీవ్‌గాంధీకాలనీలో వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సాలయాన్ని ఆదివారం ఆయన పరిశీలించారు. పట్టణ పరిధిలోని స్నేయానిమేల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో వీధి కుక్కలను పట్టి తీసుకొచ్చారు. వాటిని పరిశీలించి సంతానోత్పత్తి నిరోధించేందుకు తీసుకోవాల్సిన చర్యలు గురించి కమిషనర్ సొసైటీ సభ్యులతో చర్చించారు. పట్టణంలో ఈ ప్రక్రియను కొనసాగిస్తామన్నారు. ప్రజలకు కుక్కల బెడద లేకుండా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



వీధి కుక్కల శస్త్రచికిత్సాలయాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ జి.రఘునాథరెడ్డి

తాండ్ర గెలుపు కోరుతూ ప్రచారం

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మాజీ సైనికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పోటీ చేస్తున్న బాపట్ల జిల్లా అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావును గెలిపించాలని అసోసియేషన్ నాయకులు ఆదివారం ప్రచారం చేశారు. విజయలక్ష్మీపురంలోని సంఘ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం ఈనెల 23న విజయవాడలో జరిగే మాజీ సైనికుల రాష్ట్ర స్థాయి ఎన్నికలలో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పువ్వాడ యలమంద, ఉపాధ్యక్షుడు పుట్టా ఆదిశేషారెడ్డి, కార్యదర్శి షేక్.కరీముల్లా, జాయింట్ సెక్రటరి అనోది రామకృష్ణారెడ్డి, తోట దుర్గారావు, షేక్.నిజాముద్దీన్, సీహెచ్‌వీ కృష్ణారావు, కె.ఆంజనేయులు, అబ్దుల్ రజాక్, సాంబశివరావు, సురేంద్ర, ఎంకె.రెడ్డి, ఎం.శ్రీనివాసరావు, నాగరాజు, రాంప్రసాదరెడ్డి, రామాంజనేయులు, ఖలీల్, ధర్మారెడ్డి, పోతురాజురెడ్డి, ప్రకాశం, రుక్మదరావు, శివారెడ్డి పాల్గొన్నారు.

అమరజీవిని స్ఫూర్తిగా తీసుకోవాలి

● అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్



పొట్టి శ్రీరాములు పటానికి పుష్పాంజలి ఘటిస్తున్న అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ తదితరులు

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములని అడిషనల్ ఎస్పీ టీపీ విఠలేశ్వర్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఆదివారం పొట్టి శ్రీరాములు 124 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన పటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు జీవితం నేటియువతకు స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన త్యాగనిరతిని ప్రతి తెలుగు వారు గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బీ సీఐ నారాయణ, ఆర్ఎస్ఐ సుధాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో...

బాపట్ల పట్టణంలోని డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన సాంకేతిక కళాశాలలో ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.సర్దార్ బేగ్ అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి పొట్టి శ్రీరాములు పటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ సోమేశ్వరరావు, డాక్టర్ ఇ.గౌతమి, డాక్టర్ ఎస్.బ్లెస్సీసాగర్, డాక్టర్ వై.అరుణకుమారి, పి.పద్మ, దిలీప్, నూకరత్నం, లావణ్య, ఫణేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో...

అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు ఏరియా వైద్యశాలలోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. సీనియర్ నాయకులు మందపాటి ఆంద్రేయ పార్టీశ్రేణులతో కలిసి నివాళులు అర్పించారు. అక్కడ జరిగిన సమావేశంలో ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు బూర్లె రామసుబ్బారావు, శీలం శ్రీనివాసరావు, చేజర్ల సతీష్, అడే వంశీ, షాలెం రాజు, ప్రసాద్, అంకాల శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏరియా వైద్యశాలలో...

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు సేవలు చిరస్మరణీయమని రైల్వే బోర్డు మెంబరు పఠాన్ రాజేష్ అన్నారు. ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కార్యాలయ సిబ్బందితో కలిసి ఆదివారం ఆయన ఏరియా వైద్యశాలలోని పొట్టి శ్రీరాముల విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. కార్యక్రమంలో గవిని ప్రసాద్, నక్కా ప్రకాష్, జంగా జ్యోతిప్రసాద్, వెంకటేశ్వర్లు, తిరుపతయ్య పాల్గొన్నారు.



పొట్టి శ్రీరాములు విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ కార్యాలయ సిబ్బంది

వేమూరులో...

వేమూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుల కులంలో పుట్టడం ఆర్యవైశ్యులకు గర్వకారణమని మాజీ ఎంపీపీ బొలిశెట్టి ప్రభాకరరావు అన్నారు. శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కలవ వెంకటరాధామధుసూదన్‌రావు అధ్యక్షతన నిర్వహించారు. ప్రభాకరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం శ్రీరాములు జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో జోడించి ఆయన ఆశయాలను సమాజానికి అందించాలని కోరారు. సంఘ నాయకులు కొలిపాకుల మస్తాన్‌రావు, దుంప గణేష్, కొలిపాకుల శంకరరావు, అత్తోట శ్రీనివాసరావు, కలవ వెంకటసుబ్బయ్య గుప్తా, కలవ మణి పాల్గొని శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

భట్టిప్రోలులో...

భట్టిప్రోలు (కొల్లూరు), మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతిని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భట్టిప్రోలులోని రథం సెంటర్, రెవెన్యూ కార్యాలయం, టీఎం రావు ఉన్నత పాఠశాలల్లో పొట్టి శ్రీరాములు విగ్రహాలకు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, ఆర్యవైశ్య యువజన సంఘం, వాసవీ క్లబ్, కుబేర వనిత క్లబ్ ప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు సీహెచ్‌వీ ఉమామహేశ్వరరావు, యువజన సంఘం అధ్యక్షుడు అచ్యుత నాగరమేష్, సభ్యులు వి.శ్రీనివాసరావు, హేమచంద్రకిషోర్, ఉన్నత పాఠశాల హెచ్ఎం రామకోటేశ్వరరావు, కుబేర వనిత సభ్యులు ఎం.లక్ష్మిప్రియ, బేబిరాణి తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరులో...

అమృతలూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు అని పలువురు వక్తలు కొనియాడారు. అమృతలూరులోని శ్రీప్రసన్నాంజనేయ గుడి సెంటర్‌లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్రం కోసం ఆయన చేసిన త్యాగం చిరస్మరణీయం అన్నారు. కార్యక్రమంలో కాకరపర్తి నాగేశ్వరరావు, కంభం గిరి, కట్టుపల్లి సాయిరామ్, జ్యోతులసాయి, తలకాయలప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



రేపల్లెలో పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

బీజేపీ కార్యాలయంలో...

రేపల్లె, మార్చి 16(ఆంధ్రజ్యోతి) : మహనీయుల వీరోచిత పోరాటాలు ప్రాణాలు అర్పించటంతోనే స్వాతంత్ర్యాన్ని దక్కించుకోగలిగామని, అలాంటి మహనీయుల ఆశయాలను యువత స్ఫూర్తికి పుచ్చుకుని ముందుకు వెళ్ళాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు వాకా శివరామ్‌ప్రసాద్ అన్నారు. బీజేపీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు 56 రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలను అర్పించటంతోనే ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించుకోగలిగామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నిసాంబశివరావు, బేతపూడి వెంకటేశ్వరరావు, అన్నం సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

చుండూరు మండలంలో

చుండూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించడంలో అమరజీవి పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివని మండల ఆర్యవైశ్య సంఘాల నాయకులు అన్నారు. చుండూరు, మోదుకూరు, వలివేరు, మండూరులలో పొట్టి శ్రీరాములు విగ్రహాలకు వారు నివాళులర్పించారు. వాసవీ క్లబ్, ఆర్యవైశ్య సంఘ నాయకులు గంగిశెట్టి శివకోటేశ్వరరావు, పి.శ్రీధర్, తిరువీధుల భానుప్రకాష్, పరుచూరి చంద్రమోహన్, ఎం.శ్రీనివాసరావు, నాళం సుధాకర్, రంగారావు పాల్గొన్నారు.



సమావేశమైన బాపట్ల మున్సిపల్ హైస్కూల్ పూర్వవిద్యార్థుల సంఘం నాయకులు

పాఠశాల అభివృద్ధికి కృషి

● పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు విన్నకోట

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ హైస్కూల్ అభివృద్ధికి పూర్వ విద్యార్థి సంఘం తరుపున కృషి చేయనున్నట్లు అధ్యక్షుడు విన్నకోట సత్యప్రసాద్ తెలిపారు. పాఠశాలలో ఆదివారం సంఘ సమావేశం సత్యప్రసాద్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రంగారావు, మూర్తి, సత్యనారాయణ, శేషగిరిరావు, గంటా శివశంకర్, ఖాజాఖాన్, రమణ, డాక్టర్ పీసీ సాయిబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన చంద్రబాబునాయుడు : కొల్లా

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : శాసన సభ్యునిగా అడుగుపెట్టి 41 సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా, 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న చంద్రబాబునాయుడు ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర సృష్టించారని సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్యాచౌదరి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో అపూర్వ శక్తిగా, ప్రగతి ప్రదాతగా చంద్రబాబునాయుడు పేరుప్రఖ్యాతలు పొందటం హర్షణీయమన్నారు. ప్రతి తెలుగువాడికి గర్వకారణమన్నారు. ఆర్థిక సంస్కరణ అమలులో చంద్రబాబు అగ్రగణ్యులని, విద్యుత్ సంస్కరణలో ప్రథముడిగా ప్రజల జీవన ప్రమాణాలు పెంచారని కొనియాడారు.

అల్లూరులో ఉచిత వైద్య శిబిరం



రోగులకు వైద్యసేవలు అందిస్తున్న వైద్యులు

పిట్టలవానిపాలెం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అల్లూరు గ్రామంలో బడే సాహెబ్ మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక హెల్త్ కేర్ మెడికల్స్, ఒమేగా హాస్పటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో బీపీ, షుగర్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్‌టెస్ట్, పాప్‌స్మేర్, రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్, డిజిటల్ మామోగ్రఫి నిర్వహించటంతోపాటు ఉచిత అంకాలజిస్ట్ కన్సల్టేషన్ సేవలను రోగులకు అందజేశారు. ఈ వైద్యశిబిరానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎంజి నాగకిషోర్ విచ్చేసి శిబిరాన్ని పరిశీలించారు. డాక్టర్ నన్నపనేని రాజీవ్‌మోహన్ రోగులకు తమ అమూల్యమైన వైద్యసేవలందించారు. ఈ కార్యక్రమంలో బడే సాహెబ్ సొసైటీ మెమోరియల్ ఫౌండర్ అండ్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ ఫజుల్ రహమాన్, ఆర్గనైజర్ శ్రీనివాస్, పాస్టర్ శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

షిర్డీ సాయి మందిర వార్షికోత్సవం

అమృతలూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ప్యాపర్రు గ్రామంలో శ్రీ షిర్డిసాయి, పర్తిసాయి ధాన్య మందిర వార్షికోత్సవ పూజల్లో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదివారం పాల్గొన్నారు. మందిర నిర్మాణం చేసి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూజల్లో పాల్గొన్నారు. ఆనందబాబును పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కూచిపూడి నీటిపారుదల శాఖ డిసి కొరటాల లీలసత్యసాయి, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

సీబీజెడ్ చర్చిలో బెల్‌టవర్ ప్రారంభం



బెల్‌టవర్ ప్రారంభించి ప్రవేశిస్తున్న సంఘస్తులు

బాపట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : బాపట్లలో ప్రసిద్ధిగాంచిన సీబీజెడ్ చర్చిలో నూతనంగా నిర్మించిన బెల్‌టవర్‌ను ఆదివారం ప్రారంభించారు. తాడికొండ శామ్యూల్ జాన్సన్ చర్చి కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. 42 లక్షల రూపాయల వ్యయంతో దీని నిర్మాణం జరిగినట్లు తెలిపారు. బాపట్ల పరిసర ప్రాంత క్రైస్తవులకు బెల్‌టవర్ ఎంతగానో ఉపయోగంగా ఉంటుందన్నారు. విదేశాలలో ఉండే బెల్‌టవర్స్‌కు ధీటుగా దీనిని నిర్మించామన్నారు.

పోలీసుల అదుపులో కోడిపందాల నిర్వాహకులు

చెరుకుపల్లి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొన్నపల్లి గ్రామంలో ఆదివారం కోడిపందాలు నిర్వహిస్తున్నారన్న సమాచారం అందడంతో తమ సిబ్బందితో దాడి చేయగా ముగ్గురు వ్యక్తులు, రెండు కోళ్ళు దొరికాయని, వారిని పట్టుకుని కేసు నమోదు చేశామని ఎస్ఐ టి.అనిల్‌కుమార్ తెలిపారు. పేకాట, కోడిపందాలు లాంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సభకు సహకరించిన వారికి ధన్యవాదాలు : నామన

బాపట్ల,మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : జనసేన పార్టీ వ్యవస్థాపక దినోత్సవ సభకు పిఠాపురం తరలి వచ్చేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త నామన వెంకటశివన్నారాయణ అన్నారు. ఆదివారం బాపట్ల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల నియోజకవర్గం నుంచి అనేక మంది నాయకులు, కార్యకర్తలు సభకు తరలివెళ్ళటం జరిగిందన్నారు.



ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

భట్టిప్రోలు (కొల్లూరు), మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొంది ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే ఆనందబాబును బాధితులు సంప్రదించారు. స్పందించిన ఎమ్మెల్యే సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి రిఫరెన్స్ పంపించారు. అక్కడ నుంచి వచ్చిన చెక్కులను మండల పరిధిలోని వెల్లటూరు గ్రామానికి చెందిన షైనేని రాజబాబుకు రూ.1,02,373, మోటూరు రవికుమార్‌కు రూ84,390, బాణావత్ దేవి భాయ్‌కు రూ.50 వేలు, సుగ్గుల బాలవెంకటేశ్వరమ్మకు రూ.38 వేలు, నాలి చింతయ్యకు రూ.30,690ల విలువైన చెక్కులను ఆదివారం గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో బాధిత లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే ఆనందబాబుకు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటూరు పుణ్య శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి చేద్దాం : ఎంపీడీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో శోభారాణి

రేపల్లె, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : అన్ని శాఖల అధికారుల సమష్టి కృషితో మండలాన్ని అభివృద్ధి చేద్దామని ఎంపీడీవో శోభారాణి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వేసవిలో గ్రామాల్లో సమృద్ధిగా తాగునీరు అందించేందుకు ఆయా పంచాయతీలు కృషి చేయాలని సూచించారు. నీటి ఎద్దడి లేకుండా ముందస్తుగా ప్రణాళికలు ఏర్పరుచుకుని అవసరమైన ప్రాంతాల్లో చేతిపంపులను వేసి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మినీ వాటర్‌స్కీమ్‌ల వద్ద ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా పైపులైన్‌లు లీకేజీలు ఉన్న చోట మరమ్మతులు నిర్వహించి ప్రజలకు నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెనుమాల సుశీల, ఉపాధ్యక్షురాలు రావు లక్ష్మీనెహ్రూకుమారి, పీతా వెంకటేశ్వరరావు, ఎంపీటీసీలు, సెక్రటరీలు పాల్గొన్నారు.

భట్టిప్రోలులో ప్రజా చైతన్య యాత్ర

భట్టిప్రోలు (కొల్లూరు), మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర భట్టిప్రోలు పంచాయతీ పరిధిలో నిర్వహించారు. స్థానిక ఎస్టీ కాలనీ, విఠలేశ్వర్‌నగర్‌లో ఆదివారం సీపీఎం ప్రజా చైతన్య యాత్ర బృందం పర్యటించింది. అర్హులైన వృద్ధులు, వితంతువులకు పింఛన్ అందడం లేదని, ఉపాధి హామీ కార్డులు మంజూరు చేయకపోవడంతో జీవనోపాధి కరువైందని కొందరు, అంతర్గత రోడ్లు, మురుగు డ్రెయిన్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని విఠలేశ్వర్‌నగర్ వాసులు బృందానికి వెల్లడించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సీపీఎం కృషి చేస్తుందని బృంద సభ్యులు ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎం.సత్యనారాయణ, జి.నాగరాజు, అహరోను, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

లంక గ్రామాల్లో...

కొల్లూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : సీపీఎం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర లంక గ్రామాల్లో పార్టీ నాయకులు నిర్వహించారు. మండల పరిధిలోని జువ్వలపాలెం, కొత్తగూడెం గ్రామాల్లోని ఎస్సీ కాలనీల్లో ప్రజా చైతన్య యాత్ర బృందం పర్యటించింది. స్థానికంగా ఉన్న సమస్యలపై బృంద సభ్యులు ప్రజలను ఆరా తీశారు. జువ్వలపాలెం ఇసుక రీచ్‌లు ప్రారంభించి జీవనోపాధి కల్పించాలని బృందం దృష్టికి తీసుకు వచ్చారు. కొత్తగూడెంలో దళితులకు శ్మశాన స్థలం ఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం లేదని చెప్పారు. ఆయా సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చూపుతామని బృంద సభ్యులు టి.కృష్ణమోహన్, వేములపల్లి వెంకట్రామయ్య, బి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నాగేశ్వరస్వామి ఆలయ పునఃప్రతిష్ఠ



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు దంపతులు

భట్టిప్రోలు (కొల్లూరు), మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : భ్రమరి దుర్గాదేవి సమేత నాగేశ్వరస్వామి ఆలయ పునః ప్రతిష్ఠ ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. మండల పరిధిలోని గొరికపూడి గ్రామంలో సుమారు రూ.కోటి వ్యయంతో పునఃనిర్మించిన ఆలయంలో స్వామి, అమ్మవార్ల విగ్రహాలను శాస్త్రోక్తంగా పునఃప్రతిష్ఠ చేశారు. తొలుత దేవాలయంలో హోమం నిర్వహించారు. నూతన ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం అత్యంత కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, మాజీ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు దంపతులు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమాలను కమిటీ సభ్యులు, సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు, ఇక్కుర్తి శివయ్య, దేవినేని నాగు, కిరణ్ తదితరులు పర్యవేక్షించగా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు.

18న చెరుకుపల్లిలో జాబ్‌మేళా

చెరుకుపల్లి, మార్చి 16(ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఉపాధి కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, చెరుకుపల్లి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 18న ఎంపీడీవో ఆఫీసులో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి పి.ప్రణయ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ జాబ్‌మేళాకు బిజినెస్ సొల్యూషన్స్ ఎయిర్‌కండిషనర్స్ కంపెనీలు హాజరవుతున్నాయని, 100కి పైగా ఖాళీలు ఉన్నాయని తెలిపారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ.12,000 నుంచి రూ.18,000 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, డిప్లమో వరకు చదువుకున్న 18 నుంచి 30 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ, యువకులు వారి బయోడేటా లేదా రెజ్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్టు ఫొటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరుకావాలని చెప్పారు. వివరాలకు 90323 84374, 99888 53335నెంబర్లను సంప్రదించాలని కోరారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన పదో తరగతి ప్రశ్నపత్రాలు

కొల్లూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి ప్రశ్నపత్రాలు పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచినట్లు ఎస్ఐ ఏడుకొండలు ఆదివారం తెలిపారు. సోమవారం నుంచి పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రారంభం కానుండటంతో శనివారం రాత్రి మండల విద్యా శాఖాధికారులు ప్రభుత్వం సరఫరా చేసిన ప్రశ్నా పత్రాలను పోలీస్‌స్టేషన్‌లో భద్రపరిచామన్నారు. పరీక్ష షెడ్యూల్ ప్రకారం ప్రశ్నాపత్రాలు ఎంఈవోల ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల హెచ్ఎంలకు అందించడంతో పాటు పరీక్ష కేంద్రాల వద్ద పరీక్షలు ముగిసే వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని, గుంపులుగా కేంద్రాల వద్ద ఎవరూ గుమికూడి ఉండకూడదని, నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని ఎస్ఐ తెలిపారు.

209 మందికి ఉచిత కంటి పరీక్షలు

అమృతలూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని ఇంటూరులో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శంకర్ కంటి హాస్పిటల్ సహకారంతో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. వీరిలో అవసరమైన వారికి ఉచితంగా శుక్లాల ఆపరేషన్ చేయనున్నట్లు చెప్పారు. వైద్య శిబిరాన్ని పార్టీ నాయకుడు యలవర్తి బ్రహ్మానందం ప్రారంభించారు. కొసరాజు దేవకుమార్, కాట్రగడ్డ లక్ష్మీప్రసాద్, పాములపాటి వెంకటసుబ్బారావు, వెనిగళ్ల సుబ్బయ్య, బాచిన ప్రసాద్, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ అదాలత్

చీరాల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : డివిజనల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం నిమిత్తం మంగళవారం విద్యుత్ అదాలత్, అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంబంధిత శాఖ అధికారులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ముంతావారి సెంటర్‌లోని బాపనమ్మ కల్యాణ మండపంలో ఉదయం 10:30.ని నుంచి మధ్యాహ్నం 1:30.ని వరకు కార్యక్రమం జరుగుతుందని వినియోగదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పేకాట స్థావరంపై ట్రైనీ డీఎస్పీ దాడి

వాడరేవు(చీరాల), మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని వాడరేవు చినబరప సమీపంలోని సపోటా తోటలో జరుగుతున్న పేకాటపై ట్రైనీ డీఎస్పీ అభిషేక్ దాడులు నిర్వహించారు. ఈక్రమంలో 6 గురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అలాగే రూ.2520 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. ఆయన వెంట పలువురు ఈపూరుపాలెం స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

కోడి పందేలపై పోలీసుల దాడి

ముగ్గురు అరెస్టు

మేదరమెట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బొల్లవరప్పాడు శివార్లలో జరుగుతున్న కోడి పందేలపై కొరిశపాడు ఎస్ఐ సురేష్ సిబ్బందితో ఆదివారం దాడి చేశారు. అప్పుడే కోడి పందెలు మొదలు పెట్టడంతో పోలీసులను చూసి పందెంగాళ్లు పరుగులంకించుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, రూ.1200 నగదు, పందెం పుంజును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మేమున్నామని గుర్తించండి

- తాగునీటికి ఇబ్బందులు
- కనీస వసతులు కరువు
- నక్కలవారిపాలెంవాసుల మొర

నక్కలవారిపాలెం(చీరాల), మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కావూరివారిపాలెం పంచాయతీ నక్కలవారిపాలెం గ్రామంలో ప్రజలు తాగునీటి కోసం తహతహలాడుతున్నారు. ఈ గ్రామం మండలానికి దాదాపు శివారు ప్రాంతం. అలాగే పంచాయతీకి సుమారు మూడు కిలో మీటర్ల దూరంలో ఉంటుంది. దీంతో ఆ గ్రామంలో ప్రజలు ఉన్నట్లు కూడా అధికారులు గుర్తించకపోవడం విశేషం. ఇక్కడ సుమారు 150 కుటుంబాలు నివాసం ఉండగా, 300 మంది వరకు చిన్నా, పెద్ద, వృద్ధులు ఉంటున్నారు. తాగునీరు లేక వాళ్లంతా విలవిల్లాడుతున్నారు. మరో వైపు మార్చి ప్రారంభం నుంచే ఎండలు మండిపోతున్నాయి. పల్లెల్లో ప్రజలకు నీటి ఎద్దడి అధికంగా ఉంటుంది. ప్రారంభంలోనే ఇలావుంటే ఏప్రిల్, మే నాటికి ఎండలు ముదురి మంచి నీటికి కటకటలాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రోడ్ల వెంబడి ట్యాపులను అమర్చారు. కానీ అవి శిథిలదశకు చేరినా చుక్క నీరు కూడా సరఫరా కాలేదు. వీరికి మౌలిక వసతులు అందని ద్రాక్షగానే ఉన్నాయి. ఒకవేళ ఏదయినా ప్రభుత్వం నుంచి సాయం అందాలన్నా, ప్రభుత్వ కార్యక్రమాలు జరగాలన్నా ఈ ప్రాంతం ఉన్నట్లు కూడా అధికార యంత్రానికి గుర్తులేకపోవడం శోచనీయం. అన్ని ప్రాంతాల్లో కార్యక్రమాలు ముగిశాక ఒకవేళ సమయం ఉంటే జరిగి జరగనట్లుగా ఏదో చేయాలి కదా అన్నట్లుగా ఇక్కడ కార్యక్రమాలు జరుగుతుంటాయి. ఈ నేపథ్యంలో గ్రామానికి తాగునీరు లేక, రహదారులు వంటివి అరకొరగా ఉండి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఏది కావాలన్నా కొనుగోలుకు సుమారు 4 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేసి బాపట్ల మండలం వెదుళ్లపల్లికి వెళ్లాల్సిందే. అయితే ఆ మార్గంలో విద్యుత్ దీపాల ఊసే లేదు. రాత్రయితే ప్రయాణం భయం భయం. చిన్నారులు సైతం వెదుళ్లపల్లి స్కూల్‌కు వెళ్లి ఇంటికి చేరేందుకు విద్యుత్ దీపాల సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో ఆ ప్రాంత వాసులు మేమూ మనుషులమేనని, మా బాధలు గుర్తించండి అంటూ వేడుకుంటున్నారు.



నక్కలవారిపాలెం వ్యూ పనిచేయని మంచినీటి ట్యాపు

విద్యుత్ దీపాల సౌకర్యం లేదు



గ్రామం నుంచి మరో గ్రామానికి మూడు కిలో మీటర్ల దూరం ఉంది. ఈక్రమంలో మా గ్రామం చుట్టూ ఏడు దాటితే పొలాలు కావడంతో బిక్కుబిక్కు మంటున్నాం. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలి. రాత్రి వేళల్లో పొరుగూరుకు చదువు కోసం వెళ్లి వచ్చే చిన్నారులు చీకట్లోనే రాకపోకలు చేయాల్సిన దుస్థితి ఉంది. అధికారులు మా సమస్యలపై దృష్టి సారించాలి.

\- కందుల కల్యాణ్‌రామ్, గ్రామస్థుడు

తాగునీటికి అవస్థలు



గ్రామంలో ఏళ్ల తరబడి తాగునీటి సౌకర్యం లేక నానా తంటాలు పడుతున్నాం. ప్రభుత్వాలు మారుతున్నాయి. కానీ మా బతుకుల్లో మార్పు లేదు. రోజూ తాగునీటికి తిప్పలే. కూటమి ప్రభుత్వమైనా సమస్యలు పరిష్కరించాలి.

\- మధుసాని శ్రీనివాసరావు, గ్రామస్థుడు



దేవాలయం సమీపంలో ఉన్న వ్యర్థాలు

విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో ఉన్న వ్యర్థాలు

తిరునాళ్లలో వ్యర్థాలు తొలగేదెలా?

అద్దంకి, మార్చి16(ఆంధ్రజ్యోతి): శింగరకొండ తిరునాళ్ల మిగిల్సిన వ్యర్థాలు తొలగేదారే కనపడడం లేదు. తిరునాళ్ల ఏర్పాట్లు చేయడం వరకు ప్రత్యేక దృష్టి పెట్టిన ఆయా శాఖల అధికారులు, ముగిసిన తరువాత ఉత్పన్నమయ్యే సమస్యల గురించి పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తుంది. శుక్రవారం జరిగిన శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్నాంజనేయస్వామి వార్ల తిరునాళ్లకు సుమారు రూ.2లక్షల మందికి పైగానే వచ్చి ఉంటారని అంచనా. భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారనే అంచనాతో అధికారులు ఏర్పాట్లు చేశారు. తిరునాళ్లకు వచ్చిన ప్రజలు శనివారం ఉదయానికి వెళ్లిపోయారు. ఆదివారం తిరునాళ్ల ప్రాంతం చూస్తే అంతా చెత్త మయంగా దర్శనమిస్తుంది. ఆలయానికి వెళ్లే రోడ్డుతోపాటు విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసిన ప్రాంతాలు, ఆయా సామాజిక వర్గాల సత్రాల వద్ద చెత్తా చెదారం తాండవిస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలు పెద్ద ఎత్తున పేరుకు పోయి ఉన్నాయి. షాపుల ఏర్పాటుకు బహిరంగ వేలం నిర్వహించి డబ్బులు వసూలు చేసిన శింగరకొండ పాలెం గ్రామ పంచాయతీ అధికారులు గానీ, భక్తుల నుంచి కానుకల రూపేణా ఆదాయం వచ్చిన దేవాలయాల అధికారులు గానీ పారిశుధ్య చర్యలపై దృష్టి పెట్టకపోవడం విమర్శలకు తావిస్తుంది. ఏటా ఇదే సమస్య ఉత్పన్నమవుతున్నా ఉన్నతాధికారులు తగిన ఆదేశాలు ఇవ్వకపోవడం విమర్శలకు కారణమవుతుంది. ఇప్పటికైనా స్పందించి కనీసం శింగరకొండకు వెళ్లే రోడ్డు, దేవాలయం, అన్నదాన సత్రాల వద్ద శుభ్రం చేయించేలా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

నల్ల బర్లీని కొనుగోలు చేయాలి

పంగులూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : ప్రైవేటు కంపెనీలు నల్ల బర్లీ పొగాకును వెంటనే కొనుగోలు చేసేలా పొగాకు బోర్డు జోక్యం చేసుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు డీ రమాదేవి కోరారు. మండలంలోని చందలూరు గ్రామంలో ఆదివారం దళిత కౌలు రైతులు సీపీఎం ప్రచారయాత్ర నేతల ముందు నల్ల బర్లీ సాగులో తాము పడుతున్న కష్టాలను ఏకరువు పెట్టారు ఈ ఏడాది అధిక కౌల్లు చెల్లించి ఎక్కువ విస్తీర్ణంలో నల్ల బర్లీని సాగు చేశామని చెప్పారు. సాగుకు ప్రోత్సహించిన కంపెనీలు నేడు మొఖం చాటేస్తున్నాయని రైతులు వాపోయారు. దీనిపై రమాదేవి మాట్లాడుతూ బర్లీ పొగాకును కూడా పొగాకు బోర్డు పరిధిలోకి తేవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, పార్టీ నాయకులు వినోద్‌బాబు, తలపనేని రామారావు, ప్రభాకర్, సుధాకర్, రాఘవులు, పోతారావు పాల్గొన్నారు.

పొలాల్లో విద్యుత్ మోటార్ల చోరీ

వేటపాలెం(చీరాల), మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం గ్రామ శివారు పొలాల్లో విద్యుత్ మోటార్లు చోరీకి గురవుతున్నాయి. గతంలో సుమారు 10 మోటార్లు చోరీకాగా చోరీ తాజాగా ఆదివారం అర్ధరాత్రి గ్రామానికి చెందిన వెంకటరావుకు చెందిన పొలంలో మోటార్‌ను దొంగిలించారు. దీంతో బాధితుడు వేటపాలెం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో జరిగిన చోరీలకు సంబంధించి పోలీసులకు ఎటువంటి ఫిర్యాదులు అందలేదు.

రాయల్ మెరైన్‌లో యువతి బలవన్మరణం



కావూరివారిపాలెం(చీరాల), మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని కావూరివారి పాలెం పంచాయతీ తులసీనగర్ సమీపంలో గల రాయల్ మెరైన్ రొయ్యల ఫ్యాక్టరీలో యువతి బలవన్మరణం చెందింది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్నం జిల్లా అరకువేలీ మండలం మడగడ పంచాయతీ దానరంగిని గ్రామానికి చెందిన కొర్రా లక్ష్మి (22) సుమారు 5 నెలల కిందట ఫ్యాక్టరీలో ప్యాకింగ్ విభాగంలో పనికి చేరింది. అయితే ఈమెతో చిన్నాన్న కుమార్తె కూడా పనిచేస్తుంది. ఈక్రమంలో ప్రతి రోజు రాత్రి ఫోన్‌లో ఎక్కువ సమయం గడిపే లక్ష్మి శనివారం పడుకునే ముందు ఫోన్‌లో ఎవరితోనే వాదన పడింది. అనంతరం అందరూ పడుకున్నాక ఉదయం లేచి చూసేసరికి లక్ష్మి మరుగుదొడ్డిలో ఉరికి వేలాడుతూ మృతి చెంది ఉంది. సమాచారం అందుకున్న ట్రైనీ డీఎస్పీ అభిషేక్ ఈపూరుపాలెం సిబ్బందితో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. తల్లిదండ్రులకు ఇప్పటికే సమాచారం అందించారు. అయితే మృతురాలి సోదరి కూడా సుమారు మూడేళ్ల కిందట బలవన్మరణం చెందినట్లు సహచరులు చెప్తున్నారు.

అప్పుల బాధతో చేనేత కార్మికురాలి బలవన్మరణం

చీరాల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : అప్పుల బాధలు తాళలేక చేనేత కార్మికురాలు బలవన్మరణం చెందారు. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం స్థానిక ముత్యాలమ్మపేటకు చెందిన ముత్య శ్యామలాదేవి(49) భర్త సుబ్బారావుతో కలిసి మగ్గం వర్క్ చేస్తుంటుంది. వీరికి ఇరువురు సంతానం. అయితే గతకొంత కాలంగా అప్పులబారిన పడి ఇబ్బందులు పడుతున్నారు. ఈక్రమంలో ఆదివారం ఇంట్లోనే ఉరికి పాల్పడి బలవన్మరణం చెందింది. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

రోడ్డు ప్రమాదంపై కేసు

అద్దంకి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): శింగరకొండ తిరునాళ్లకు వచ్చి వెళ్తుండగా జరిగిన ప్రమాదంలో వ్యక్తికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు.. చీమకుర్తి మండలం చంద్రపాడుకు చెందిన సునీల్, నాగేశ్వరరావు బుల్లెట్‌పై శింగరకొండ తిరునాళ్లకు వచ్చి తిరిగి వెళ్తుండగా శనివారం వేకువజామున మేదరమెట్ల రోడ్డులో బలరామకృష్ణాపురం సమీపంలో గుర్తుతెలియని బైకు బుల్లెట్‌ను ఢీకొట్టడంతో వెనుక కూర్చున్న నాగేశ్వరరావు రోడ్డుపై పడిపోయాడు. అతడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు అద్దంకి పోలీసులు కేసు నమోదు చేశారు.

ద్విచక్రవాహనదారులకు గాయాలు

మేదరమెట్ల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిలో ముందు వెళ్తున్న వాహనాన్ని ద్విచక్రవాహనం ఢీకొన్న సంఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదివారం తిమ్మనపాలెం మేదరమెట్ల మధ్య ప్రకాశం జిల్లా హెచ్‌ఎంపాడు మండలానికి చెందిన కుమ్మరి అశోక్ కుమార్ ద్విచక్రవాహనంపై మేదరమెట్ల వైపువస్తూ ముందు వెళ్తున్న వాహనాన్ని ఢీకొన్నాడు. అశోక్‌కుమార్‌కు తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

ఆక్రమణలు తొలగించండి

చీరాల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మునిసిపల్ పరిధిలోని 31వ వార్డులో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూమిని వెనక్కి తీసుకోవాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. అద్దె నివాసాల్లో ఎంతోమంది మగ్గుతుంటే కొందరు ఇష్టారీతిగా ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు వివరించారు. సమీపంలో ఏర్పాటు చేయనున్న ఎస్టీపీ పాకలంట్‌ను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి ఎన్.బాబూరావు, సీపీఐ నాయకులు ఎం.వెంకటరావు, చీరాల సాధన సమితి ప్రతినిధులు శీలం రవి కుమార్, బాబూరావు, వెంకటేశ్వర్లు, సీనియర్ సిటిజన్స్ సంఘం నాయకులు రామారావు, హరిహరరావు పాల్గొన్నారు.

నేడు మెగాజాబ్ మేళా

మార్టూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగుల కోసం మెగాజాబ్ మేళా కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని ఇసుకదర్శి ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. దాదాపుగా 20 కంపెనీలలో 3 వేల జాబ్‌ల కోసం నిరుద్యోగులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో మెగాజాబ్ మేళాను ఏర్పాటు చేశారు. టెన్త్, ఇంటర్, బీటెక్, ఫార్మా, నర్సింగ్ తదితర విభాగాలలో ఉద్యోగాలకు ఎంపిక నిర్వహిస్తారు.

టీడీపీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ

చినగంజాం, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు పొద వీరయ్య ఆధ్వర్యంలో పార్టీ సభ్యత్వం తీసుకున్న నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సభ్యత్వ నమోదు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు రాయని ఆత్మారావు, శ్రీనివాసరావు, నాయకులు చెరుకూరి రాఘవయ్య, టీ.జయరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వీర్ల గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

బల్లికురవ, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్రసిద్ధి చెం దిన వీర్ల గంగమ్మ తల్లి దేవాలయం లో ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. పలు గ్రామాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులు చెల్లించుకున్నారు. నక్కబొక్కలపాడు గ్రామానికి చెందిన భక్తులు పెద్ద ఎత్తున గంగమ్మ తల్లిని దర్శించుకొని పూజలలో పాల్గొన్నారు.

19న రామలింగేశ్వరస్వామి తిరునాళ్ల

బల్లికురవ. మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామంలో ఈనెల 19వ తేదీన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ వార్షిక తిరునాళ్ల జరుగుతుందని గ్రామ పెద్దలు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. గ్రామ పరిసర గ్రామాల భక్తులు తిరునాళ్లకు విచ్చేసి జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

పీఆర్ నాల్గో తరగతి ఉద్యోగుల ఎన్నిక ఏకగ్రీవం

చీరాల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : ఐక్యమత్యంతో పాటుపడి సంఘం అభివృద్ధికి కృషి చేయాలని ఉమ్మడి ప్రకాశం నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షుడు పోలయ్య అన్నారు. ఆదివారం స్థానిక మండల కార్యాలయంలో చీరాల, పర్చూరు, వేటపాలెం సమితుల కార్యవర్గం ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిశాయి. ఈసందర్భంగా నూతన కమిటీతో ప్రతిజ్ఞ చేయించి నియామకపత్రాలను అందజేశారు. ఎలక్షన్ అధికారిగా పోలయ్య, పరిశీలకులుగా మహబూబ్ బాషా వ్యవహరించారు. మూడు ప్రాంతాల కార్యవర్గానికి అందరూ అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

మణికేశ్వరంలో చిరిగిన టీడీపీ ఫ్లెక్సీ



మణికేశ్వరం ఎస్సీ కాలనీ వద్ద టీడీపీ ఫ్లెక్సీలో చిరిగిన అడుగు భాగం

అద్దంకి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మణికేశ్వరం ఎస్సీ కాలనీలో టీడీపీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ఆదివారం ఉదయం చిరిగి ఉంది. నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలతో మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఐటీడీపీ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ కరిముల్లా ఫొటోలతో టీడీపీ కార్యకర్తలు ఎస్సీ కాలనీ వద్ద ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. సుమారు రెండు నెలల కిందట ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ఉండడంతో ఏమైనా గాలులకు చిరిగిందా లేక గుర్తు తెలియని వ్యక్తులు చింపి వేశారా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఏదైనా సందర్భంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు కొద్ది రోజుల తరువాత తొలగిస్తే సమస్యలు ఉత్పన్నం కాకుండా ఉండే అవకాశం ఉందని, అలా కాకుండా ఎక్కువ రోజులు ఉంచడం ద్వారా సమస్యలు ఏర్పడే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అద్దంకి మున్సిపాలిటీలో అమలు చేసిన విధంగానే గ్రామాల్లో కూడా ఫ్లెక్సీల ఏర్పాటు తొలగింపుపై నిబంధనలు అమలు చేస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని పలువురు వ్యక్తం చేస్తున్నారు.

నిరాటంకంగా హరేరామ నామ సంకీర్తన

చినగంజాం, మార్చి 16(ఆంధ్రజ్యోతి) : పెదగంజాం గ్రామంలోని భూనీళా సమేత భావనారాయణ స్వామి దేవస్థానంలో నిరాటంకంగా తొమ్మిది భజన బృందాలు హరేరామ నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. దేవస్థానంలో 19వ వార్షిక శ్రీరామకోటి సప్తాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 10వ తేదీ నుంచి పెదగంజాం, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భజన బృందాల సభ్యులు, భక్తులు హరే రామ నామ సంకీర్తన కార్యక్రమాన్ని చేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వెంకటేశ్వరస్వామి కల్యాణ వ్యాఖ్యాత వాకాని రామకృష్ణ శేషసాయి ఆధ్వర్యంలో దేవస్థానంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఆసోది దశరథరామిరెడ్డి తెలిపారు.

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు

ఘనంగా జయంతి వేడుకలు





చీరాలలో నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్, నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

చీరాల, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడని, ఆయన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం ఆయన జయంతి వేడుకలను నియోజకవర్గం పరిధిలోని ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శ్రీరాములు జయంతివేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా పట్టణంలోని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రాకోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో పలువురు వైసీపీ కౌన్సిలర్‌లు, కో- ఆప్షన్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో..

పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో నేటి యువత ఆశయ సాధనకు పాటు పడాలని పలువురు టీడీపీ కూటమి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే కొండయ్య ఆదేశాల మేరకు ఘనంగా అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రకాశం జిల్లా కనిగిరిలో జన్మించి తమిళనాడులో తెలుగు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో విశేష కృషిచేసిన మహనీయుడన్నారు. అహింస మార్గంలో పోరాటం చేసి ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించిన ఘనత శీరాములదని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, కౌతవరపు జనార్దన్, శివరామప్రసాద్, సుబ్బయ్య, రమేష్, చంద్ర, రత్నబాబు, నాగేశ్వరరావు, పలువురు కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు. గుంటూరు రైల్వే డివిజన్ సభ్యులు పఠాన్ రాజేష్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో నాగమణికుమార్ పాల్గొన్నారు. సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో భానుచంద్రమూర్తి, హరిహరరావు, రామారావు, నాగ వీరభద్రాచారి నివాళులర్పించారు. వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామ స్తంభంలోని నిరుపేదలకు అన్నదానం చేశారు.



అద్దంకిలో నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్యులు

అద్దంకిటౌన్ : ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు తన ప్రాణాన్ని త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పలు సంఘాలు, సంస్థల ఆధ్వర్యంలో పాఠశాలల్లో కార్యక్రమాలు నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ శింగరకొండ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్‌లోని శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళ్లులర్పించారు. పాత గాంధీబొమ్మ సెంటర్‌లో శ్రీరాములు చిత్రపటానికి వాసవీ కన్యక పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షుడు ఊటుకూరి రామకోటేశ్వరరావు, సెక్రటరీ హనుమంతరావు, కౌన్సిలర్ రమేష్‌బాబు, ఆర్య వైశ్య సంఘ అధ్యక్షుడు రామకోటేశ్వరరావు, దత్తపాదుకా క్షేత్రం అధ్యక్షుడు నాగసూరి హనుమత్ ప్రసాద్ నివాళులర్పించారు. మైలవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడు రమేష్ ఆధ్వర్యంలో చిత్రపటానికి నివాళులర్పించారు.

పంగులూరు : తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణాలొడ్డిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగధనుడని పలువురు నేతలు కొనియాడారు. పంగులూరులోని ప్రధాన కూడలిలోని అమరజీవి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యదర్శి మద్ది సుబ్రహ్మణ్యం, మండల కమిటీ అధ్యక్షుడు కనమర్లపూడి శివశేషారావు, సోము నాగేశ్వరరావు, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, పోలిశెట్టి సీతారామయ్య, నున్నా ఆనంద్, వెంకటరావు పాల్గొన్నారు.

మార్టూరు : మార్టూరులో రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆర్య వైశ్యభవనం వద్ద గల పొట్టి శ్రీరాములు, మహాత్మాగాంధీ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

10వ తరగతి విద్యార్థులకు రవాణా కష్టాలు

- మారుమూల గ్రామాల నుంచి పరీక్ష కేంద్రాలకు బస్సులు లేకుండా చేరేదెట్టా

అద్దంకి, మార్చి 16 (ఆంధ్రజ్యోతి) : గ్రామీణ ప్రాంతాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు పరీక్షల కష్టాలు తప్పేలా లేదు. ఆ రూట్‌లలో బస్సులు ఉండే ఉచిత ప్రయాణం చేసే అవకాశం ఆర్టీసీ కల్పించింది. అయితే బస్‌లు లేని రూట్లలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటుపై అధికారులు దృష్టి పెట్టకపోవడంతో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. అద్దంకి మండలంలోని మైలవరం విద్యార్థులకు బల్లికురవ మండలంలోని వైదన పరీక్షా కేంద్రం కేటాయింపు జరిగింది. మైలవరం హైస్కూల్‌లో 10వ తరతి 45 మంది విద్యార్థులు చదువుతున్నారు. అయితే పరీక్షకు హాజరు కావాలంటే మైలవరం నుంచి శాంతినగర్‌కు వచ్చి అక్కడ నుంచి వైదన క్రాస్ రోడ్డు వరకు వెళ్లాల్సి ఉంది. అయితే ఇక సాయంత్రం ఇంటికి చేరాలంటే 5-30 గంటల వరకు ఆగాల్సిందే. గతంలో వైదన పరిక్షా కేంద్రం వరకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్ నడిపినా రెండు సంవత్సరాలుగా నడపడం లేదన్న సాకుతో ఆర్టీసీ అధికారులు చేతులు ఎత్తి వేసినట్లు విద్యాకమిటీ చైర్మన్ కృష్ణమురళి ఆరోపిస్తున్నారు. రెండు రోజుల నుంచి చూద్దామని చెప్పి తీరా ఆదివారం వెళ్లి కలవగా అవకాశం ఉంటే వచ్చే ఏడాది ఏర్పాటు చేద్దాం... ఈ ఏడాదికి ఎలాగోలా సర్దుకుపోండి అని సలహా ఇచ్చినట్లు చెప్తున్నారు. ఇక మండలంలోని ధేనువకొండ విద్యార్థులదీ అదే పరిస్థితి. ధేనువకొండ నుంచి పరీక్ష కేంద్రమైన మేదరమెట్ల సుమారు 40 కి.మీ దూరం ఉంది. పరీక్షకు చేరాలంటే రెండు బస్సులు మారాల్సిందే. ధర్మవరం, శంఖవరప్పాడు, హైస్కూల్స్ విద్యార్థులు మార్టూరు మండలం వలపర్ల, చక్రాయపాలెం హైస్కూల్ విద్యార్థులు బల్లికురవ మండలం వైదనకు వెళ్లాల్సి ఉంది. అయితే ఆయా గ్రామాల నుంచి పరీక్షా కేంద్రాలకు నేరుగా బస్ వసతి ఉండడంతో పెద్దగా ఇబ్బంది లేదు. మైలవరం, ధేనువకొండ హైస్కూల్స్ విద్యార్థులు మాత్రం పరీక్ష రాయాలంటే ప్రైవేటు వాహనాలలో సాహసం చేస్తూ ప్రయాణించాల్సిన పరిస్థితేనని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. లేదంటే పరీక్షలు ఉన్నన్ని రోజులు కుటుంబ సభ్యులు పనులు మానుకొని ద్విచక్రవాహనాలపై తీసుకువెళ్లక తప్పని పరిస్థితి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యే సమయంలో బస్సు సమయాలు ఉండేలా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

నేటి నుంచి పది పరీక్షలు

అద్దంకిటౌన్ : పదివ తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. అద్దంకి పరిధిలో శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, శ్రీ ప్రకాశం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, తిమ్మాయపాలెం, కాకానిపాలెం జడ్పీహెచ్‌ఎస్, శ్రీ చైతన్య, బెల్ అండ్ బెనెట్‌తో పాటు బల్లికురవ మండలంలోని వైదన జడ్పీహెచ్‌ఎస్‌ను ఏర్పాటు చేసినట్లు ఎంఈవో-2 సుధాకరరావు తెలిపారు. మొత్తం 1353 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

బల్లికురవ : మండలంలో మూడు కేంద్రాల్లో పదో తరగతి పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం అవుతాయని ఎంఈవో రమేష్ తెలిపారు. బల్లికురవ ఉన్నత పాఠశాలలో 146 మంది, అంబడిపూడిలో 96 మంది, వైదనలో 246 మంది పరీక్షలు రాయనున్నారని తెలిపారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

ఉప్పుటూరు (పర్చూరు) : పదవ తరగతి విద్యార్థులకు గ్లోరియస్ ఆగాపే చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఎగ్జామ్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఉప్పుటూరు జిల్లా పరిషత్ పాఠశాల, ఎస్సీ బాలికల వసతి గృహంలోని విద్యార్థులకు ఉచితంగా పరీక్షా సామగ్రిని సొసైటీ ఫౌండర్ మాచరవపు రవికుమార్ అందజేశారు. ఈకార్యక్రమంలో వార్డెన్ అనంత లక్ష్మీ, సొసైటీ సభ్యులు ఊరబడి శంకర్ తేజ్ కుమార్, మిక్కిలి రాజేష్ కుమార్, బిల్లా అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.